



14వ పేజీలో..

# సమాజానికి కమ్యూనిస్టులు అవసరం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు


నల్లగొండ **వార్త**



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 27, మే 2025 | 16 పేజీలు




2 లో..

## ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో..

# పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ. ప్రభాతవార్త. మే 26**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిలిత సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు, దర్తి ఆబా యోజన, జూన్ 2 న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు, పౌరసరఫరాలు తదితర అంశాలపై సమీక్షించారు.

ముఖ్యం గా వచ్చే వానకాలం రైతులను ప్రత్యామ్నాయ పంటలతో పాటు, అంతర పంటలవైపు

# నిరుద్యోగ యువత ఆర్థిక స్వాలంబన దిశగా ఎదగాలి

**జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు**



2వ పేజీలో..

**భువనగిరి, మే 26 ప్రభాతవార్త**

రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగ యువత ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమ వారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా రాజీవ్ యువ వికాస పథకం పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. రాజీవ్ యువ



# కాసుల కోసం.. కక్కుర్తి

### యథేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు

- ఆడపిల్లని తెలిస్తే భ్రూణ హత్యలు
- నియంత్రణకు నిఘా పెట్టిన పోలీస్ శాఖ
- లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరం
- ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్న గర్భిణులు
- అవగాహన కల్పించాలి

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

**వంశాన్ని నిలబెట్టేందుకు వారసుడు ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. వంశానికి ఒక వారసుడు ఉండాలని దంపతులు అనుకోవడం సర్వసాధారణం. సహజంగా ప్రతి ఒక్కరూ కుమారుడు ఉండాలని కోరుకుంటారు. ఇందులో భాగంగా వరుసగా ఇద్దరు అమ్మాయిలు జన్మించగానే మూడవ కాన్పులో అబ్బాయి పుట్టాలని కోరుకుంటారు. ఈ నేపథ్యంలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని అందులో ఆడపిల్ల అని తేలితే అబార్షన్ చేయించుకోవడం సర్వసాధారణంగా మారింది. లింగ నిర్ధారణ పరీక్షలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పలు క్లినిక్స్ లో ఈ తతంగం జరుగుతుంది.**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో గత నెల రోజులుగా అనుమతులు లేని ఆసుపత్రులు నకిలీ వైద్యులు వ్యవహారం చర్చ నియాంశమైన సంగతి తెలిసిందే. పలు ఆస్పత్రులను సీజ్ చేయగా పలువురు డాక్టర్లపై కేసులు కూడా నమోదు చేశారు. ఇరువురు పోలీస్ అధికారులు లంచం డిమాండ్ చేస్తూ ఏసీబీకి చిక్కారు. ఆ తర్వాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నీ బదిలీ చేశారు. ఇంకా నకిలీ డాక్టర్లు, అనుమతులు లేని ఆసుపత్రుల వ్యవహారంపై చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో మరో సమస్య జిల్లా కేంద్రంలో తెరపైకి వచ్చింది. కుటుంబ వారసుడు కోసం కొందరు ఆడ శిశువును కడుపులోనే చిదిమే స్తున్న సంఘటనలో వెలుగు చూస్తున్నాయి. ఈ క్రమంలో నకిలీ



2 లో..



# అనకొండలను.. అడ్డుకునేదెవరో?

### ఆగుతూ.. సాగుతూ సాగుతున్న విచారణ

**ప్రభాతవార్త - భువనగిరి**

సహకార వ్యవస్థకే మచ్చ తెచ్చే ధోరణిలో కొనసాగుతున్న అక్రమార్కుల వ్యవహార శైలిపై సమగ్ర విచారణ జరిపి తీరాల్చిందేనని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం కొనుగోళ్ల నిర్వాహణ పేరిట ప్రతి సీజన్‌లో కమీషన్ రూపకంగా రూ.లక్షలు ప్రభుత్వం నుంచి ప్రాథమిక సహకార సంఘాల ఖాతాల్లోకి వచ్చి చేరుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో కొనసాగుతున్న 107 సహకార సంఘాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం




2 లో..

## కాసుల కోసం కక్కుర్తి

**(మొదటి పేజీ తరువాయి..)**

వైద్యులు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని చట్టవిరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు స్పష్టమవుతుంది. పుట్టబోయేది ఆడపిల్ల అని తెలుసుకొని గర్భస్రావం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని పలు క్లినిక్స్ లో ప్రధమ చికిత్స కేంద్రాల్లో గర్భస్రావం చేస్తున్నట్లు తెలుస్తుంది. వైద్యులు లేకుండానే పలు ఆసుపత్రులలో లింగ నిర్ధారణ లో భాగంగా గర్భస్రావం చేస్తున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఆర్ఎంపీలు ఇందులో ప్రధాన భూమిక వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. కమిషన్లకు కక్కుర్తి పడి ఆర్ఎంపీలు ఈ వ్యవహారంలో తల దూరుస్తున్నారు. ఈనెల 20న సూర్యాపేటలో గర్భిణి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. దీంతో పలు సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. తుంగతుర్తి, నూతనక్కల్, తిరుమలగిరి, కోదాడ, హుజూర్నగర్, సూర్యాపేటలో లింగ నిర్ధారణలో భాగంగా భ్రూణ హత్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. మహిళ పరిస్థితి విషమించి మృతి చెందిన తర్వాత విషయాలు బయటకు పొక్కుతున్నాయి. లేని పక్షంలో గరస్రావ్భ పరీక్షలు యధావిధిగా కొనసాగుతున్నాయి. దేశంలో ఆడ మగ నిష్పత్తిలో అర్పులను నిరోధించేందుకు ప్రభుత్వము 1994లో పిసిపి ఎన్డిటి చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం ఎవరైనా భ్రూణ హత్యలకు పాల్పడితే మొదటిసారి నేరానికి రెండు సంవత్సరాల జైలు శిక్ష 50 వేలు జరిమానా విధిస్తారు. రెండోసారి నేరానికి పాల్పడితే ఐదు సంవత్సరాలు లక్ష రూపాయల జరిమానా విధిస్తారు. అంతేకాకుండా డాక్టర్ రిజిస్ట్రేషన్ రద్దు చేస్తారు. పకడ్బందీ చట్టం ఉన్నప్పటికీ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవటం సర్వసాధారణమైంది. ఇటీవల కాలంలో సూర్యాపేట జిల్లాలోని మోతే మండలానికి చెందిన గర్భిణీకి అబార్షన్ చేస్తుండగా వైద్యం వికటించి మృత్యువాత పడిన సంఘటన తెలిసిందే. అదేవిధంగా చివ్వెంల మండలం ఎంజి నగర్ తండాకు చెందిన గర్భిణీ స్కానింగ్ చేయించుకున్నారు. ఆడపిల్ల అని తేలడంతో అబార్షన్ చేయించడంతో మృతి చెందింది. జిల్లాలో అక్కడక్కడ ఈ సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు విషయాలు బయటకి పొక్కుతున్నాయి. లేనిపక్షంలో యధావిధిగా అబార్షన్ చేయించుకొని ఇంటి ముఖం పడుతున్నారు. లింగ నిర్ధారణ పరీక్షల్లో కూడా నకిలీ వైద్యుల పాత్ర ఉందని ప్రచారం జరుగుతుంది. డబ్బులకు కక్కుర్తి పడి ఈ వ్యవహారానికి పాల్పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. కొందరు డాక్టర్లు అబార్షన్లు చేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో చిన్న చిన్న క్లినిక్కులను ఆశ్రయిస్తున్నారు. అందులో డాక్టర్స్ లేకపోవడంతో నకిలీ వైద్యులు అబార్షన్లు చేస్తుండడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. తల్లిదండ్రులు మగ పిల్లవాడికి ప్రాధాన్యత ఇవ్వటం వారసుడు కావాలని కోరుకోవడం కూడా చిన్నచిన్న క్లినిక్స్ నడిపే వారికి ఆర్ఎంపీలకు లాభదాయకంగా మారింది. లింగ నిర్ధారణ పరీక్షల నిమిత్తం వారు ఆసక్తి చూపటం ఆర్ఎంపీల ద్వారా గర్భిణీలు క్లినిక్స్ కి వెళ్లడం పరిపాటిగా మారింది. ఈ విషయంపై గ్రామాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో ముందు ముందు మరిన్ని సమస్యలు ఉత్పన్నం కానున్నాయి. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం చట్టరీత్య నేరమని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. గ్రామాల్లో ఆర్ఎంపీలు లింగ నిర్ధారణ పరీక్షలను ప్రోత్సహించవద్దని ఆడ శిశు భ్రూణ హత్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎస్పి పేర్కొన్నారు. ఆడ శిశు భ్రూణ హత్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎస్పి సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవటం ఖాయమన్నారు. సమాచారాన్ని తెలియజేయాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న క్లినిక్స్, ప్రధమ చికిత్స కేంద్రాలపై నిఘా ఉంచాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. లేని పక్షంలో యధా ప్రకారం పరీక్షలు కొనసాగించే అవకాశం ఉంటుంది.



## ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రోత్సహించాలని, ఆ విధంగా ప్రణాళిక రూపొందించాల్సిందిగా వ్యవసాయ శాఖ జిల్లా అధికారిని ఆదేశించారు. జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథి సందేశానికి ఆయా శాఖల అధికారులు వెంటనే వారి శాఖలకు సంబంధించిన నోట్స్ ను చేయాలని ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని ఆదేశించారు .వేడుకల సందర్భంగా అవసరమైన ఇతర అన్ని ఏర్పాట్లను చూడాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్తీ ఆభా యోజన కింద కింద పెండింగ్లో ఉన్న ప్రతిపాదనలు సమర్పించాలని, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల పరిశీలన జాబితాను అప్డేట్ చేయాలని చెప్పారు. కాగా ఈ సోమవారం 84 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించగా, ఎప్పటిలాగే వ్యక్తిగత అంశాలు, ఉద్యోగ ఉపాధి అంశాలకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి . రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి ,డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,ఇతర అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదును స్వీకరించారు

## అనకొండలను అడ్డుకునేదెవరో..!

**(మొదటి పేజీ తరువాయి..)**

ధాన్యం కొనుగోళ్ల నిర్వాహణ బాధ్యత అప్పగించింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ అధికారుల అలసత్వంతో బోగస్ ఆడిట్ల నిర్వాహణతో ఉన్నతాధికారులను తప్పుదారి పట్టిస్తూ రూ.లక్షల ప్రజా ధనం దుర్వినియోగం అవుతున్న వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలంటూ ఉమ్మడి జిల్లా పరిధిలోని సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల డిసిఓలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ధనంను సహకార చట్టంలోని నిబంధనలను తుంగలో తొక్కుతూ నిధులు మింగిన అణకొండల అక్రమార్కుల భరతం పట్టాల్సిందేనని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా క్షేత్ర స్థాయిలో విచారణ మాత్రం మూడు అడుగులు ముందుకు.. ఆరు అడుగుల వెనక్కు అన్న చందంగా కొనసాగుతుందన్న విమర్శలు లేకపోలేదు. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా సహకార అధికారి నిబంధనలకు విరుద్దంగా నిధులు దారి మల్లించిన నిర్వాహకులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపేందుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. క్షేత్ర స్థాయి విచారణలో ఎక్కడా తమ అక్రమాల బాగోతం వెలుగులోకి వస్తాయని నిధులు దారి మల్లించిన నిర్వాహకులు విచారణ పర్వం ముందుకు సాగకుండా అడ్డుకట్ట వేసే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఎన్ని ఒత్తిళ్లు ఉదురౌతున్నా జిల్లా డిసిఓ మురళీ రమణ సహకార వ్యవస్థకు మచ్చ తెచ్చే తరహాలో వ్యవహారించిన నిర్వాహకుల భరతం పట్టాల్సిందేనంటూ ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దారి మల్లించిన నిధుల వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించారు. క్షేత్ర స్థాయిలో విచారణ జరిపిన నివేధికలు జిల్లా సహకార అధికారికి అందకుండా నిధుల దారి మల్లించిన నిర్వాహకులు అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. కాగా 107 ఏళ్ల చరిత్ర కలిగిన కేంద్ర సహకార బ్యాంకు వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు పార్టీల తారతమ్యం లేకుండా డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి మారుమూల ప్రాంతాల్లోని వ్యవసాయ రైతాంగానికి మెరుగైన సేవలు అందించేందుకు అడుగులు వేస్తున్నారు. నేడు ఉమ్మడి జిల్లా పరిధిలోని డిసిసిబి రూ.3 వేల కోట్ల టర్నోవర్‌కు చేరింది. ఇంత ప్రాధాన్యత కలిగిన సహకార వ్యవస్థకు మచ్చ తెస్తున్న కొంత మంది అక్రమార్కుల భరతం పట్టేందుకు అటు జిల్లా చైర్మన్, ఇటు జిల్లా కలెక్టర్, డిసిఓలు సంయుక్తంగా ముందుకు కదులుతుంటే కొంత మంది రాజకీయ పలుపుకుబడితో అక్రమార్కులు అడ్డుకుంటున్న ప్రయత్నాలు ఎటువైపు మలుపు తిరుగుతాయో వేచి చూడాల్సిందే.

## నిరుద్యోగ యువత ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

వికాస పథకం నిరుద్యోగుల ఆర్థిక ప్రగతిని పెం చేదిగా ఉండాలన్నారు. యూనిట్ల ఎంపిక లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బిసి, మైనారిటీ ,ఈ బి సి నిరుద్యోగుల కుటుంబాలు రాణించే విధంగా రాజీవ్ యువ వికాస పథకం కింద యూనిట్లను ఎంపికచేయాలన్నారు. లబ్ధిదారులకు యూనిట్ల ఎంపిక విధానం పై అవగాహన కల్పించి మంజూరు జరగాల న్నారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాస పథకం నిలవాలని, సాధికారిత సాధించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు.ఈ జూమ్ మీటింగ్ లో డిఆర్డిఓ నాగిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్యాంసుందర్, బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, ఎంపీడీఓ లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి తిమింగలం

### లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ అరుణ

### బ్రోకర్లు, డాక్యుమెంట్ రైటర్లే ఏజంట్లు



ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి తిమింగలం ఏసీబీకి చిక్కింది. బ్రోకర్లు, గ్రామాల్లో ఏజంట్లు డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ముడుపులు దండుకుంటూ అవినీతి నిరోధక శాఖకు చిక్కి తన శాఖకే మాయని మచ్చగా నిలిచింది ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ అరుణ. ఎనిమిది నెలల క్రితం మహబుబాబాద్ జిల్లా వర్ధన్నపేట నుంచి బదిలీపై వచ్చి ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టింది. వచ్చిన నాటి నుంచి నాలుగు చేతుల దండుకోవడం ప్రారంభించింది.కార్యాలయంలో ఉండే ఒకరిద్దరూ ద్వారా బ్రోకర్లను నియమించుకున్నారు. మరికొంతమంది డాక్యుమెంట్ రైటర్లను కలెక్షన్ ఏజంట్లుగా నియమించుకుంది.వీరి ద్వారా కార్యాలయంకు రిజిస్ట్రేషన్ కు వచ్చే వారి వద్ద నుంచి భారీ ఎత్తున ముడుపులు దండుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రధానంగా ప్లాట్ల రిజిస్ట్రేషన్ ల విషయంలో నానా రకాలుగా కొర్రీలు పెట్టి,లంచాలు కు పాల్పడింది.రిజిస్ట్రేషన్ కు అయ్యే ఖర్చు మొత్తం ఎంత ఉంటే,అదే స్థాయిలో ప్రతి ప్లాట్ కు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసేది.ఎదులాపురం గ్రామ పంచాయతీ మున్సిపాలిటీ గా మారడం,ఖమ్మం రూరల్ తో పాటు దీని పరిధిలో ఉండే పక్కన మండలల్లోనూ ముడుపులు తీసుకుని,గ్రామ కంఠం భూములు సైతం రిజిస్ట్రేషన్ లు చేసినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముడుపులు ఇస్తే చాలు ఎలాంటి ప్లాట్ నైనా రిజిస్ట్రేషన్ చేసేది. లంచం ఇవ్వకుండా ఆన్లైన్ స్లాట్ బుక్ చేసుకున్న వారిని తిరిగి వెనకకు పంపేది. దింతో దరఖాస్తుదారులు కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతుండే వారు.చివరకు సోమవారం ఏసీబీకి చిక్కడంతో ఆమె పాపం పండింది.

# యదేచ్ఛగా కొబ్బరికాయల విక్రయాలు - అధికారులు నిర్లక్ష్య వైఖరి....

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 26

నల్లగొండ జిల్లా చెర్వుగట్టు శ్రీ శ్రీపార్వతి జడల రామలింగేశ్వర దేవస్థానంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై భక్తుల్లో తీవ్ర ఆవేదన నెలకొంది. మే 15వ తారీఖున రూ.19 లక్షలు చెల్లించకపోవడంతో ఆలయ అధికారులు సదరు కొబ్బరికాయల హక్కుదారుని ఆలయ సంబంధిత కార్యకలాపాల నుంచి తొలగిస్తూ, దేవస్థాన అధికారులు సీజ్ చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో సోమవారం ఆలయ ఈవోను కలిసి అవినీతి అక్రమాలపై అదేవిధంగా సమస్యల సమస్యను పరిష్కరించాలని అవినీతి అక్రమాల నుండి దేవస్థానాన్ని కాపాడాలని, మహాత్మాగాంధీ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు వాడపల్లి



నవీన్ వినతిపత్రాన్ని అందించేందుకు వెళ్లినా నిరాశ ఎదురైంది.సంబంధిత అంశంపై ఆలయ సిబ్బంది విక్రయించాల్సిన కొబ్బరికాయలను అదే వ్యక్తి యదేచ్ఛగా విక్రయిస్తుండడాన్ని గతంలో అనేకసార్లు ఈవో దృష్టికి తీసుకెళ్లినప్పటికీ,ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సాక్షాధారాలతో సహా పూర్తి వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి విచారణ కోరతామని బాధితులు తెలిపారు.ఆలయ ఆస్తుల దుర్వినియోగం, నిర్వాహకుల నిర్లక్ష్యం వంటి విషయాలపై చర్యలు తీసుకోవాలని భక్తులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.సదరు విషయంపై అధికారులకు ఫోన్ చేసి అడగడానికి ప్రయత్నించినా ఫోన్ ఎత్తకపోవడంతో పాటు నెంబర్‌ని బ్లాక్ లిస్టులో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

## నర్సిరెడ్డి అకాల మరణం తీరని లోటు

*నార్కట్‌పల్లి ప్రబాతవార్త మే 26*



గంట్ల నర్సిరెడ్డి అకాల మరణం నెమ్మాని గ్రామానికి తీరని లోటని మాజీ నల్గొండ జిల్లా జడ్‌పి చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగటి మల్లికార్జునరెడ్డి అన్నారు.సోమవారం నెమ్మాని గ్రామ మాజి సర్పంచ్ గంట్ల నర్సిరెడ్డి అకాల మరణం చెందగా ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.వారి వెంట నార్కెట్పల్లి మాజి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి,చెర్వుగట్టు మాజి సర్పంచ్ మల్గ బాలకృష్ణ ,స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, నర్సిరెడ్డి సర్పంచ్ గా ఉన్నప్పుడు అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మనసులు గెలుచుకున్నారని తెలిపారు.

## నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి దళారులను నమ్మి మోసపోవద్దు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 26*

రైతు సోదరులు సాగుకు అవసరమయ్యే విత్తనాలను ప్రభుత్వం చే లైసెన్స్ పొందిన అధీకృత డీలర్స్ వద్దనే కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదు పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దనివ్యవసాయాధికారి రైతులకు విజ్ఞప్తి చేశారు.సోమవారం అమ్మనబోలు గ్రామంలోని విత్తనాల విక్రయకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు కొన్నప్పుడు తీసుకున్న రసీదును,ఆ విత్తన ప్యాకెట్ లను సీజన్ ముగిసే వరకు భద్రపరచుకోవాలని అన్నారు.డీలర్‌లు రైతులకు తప్పనిసరిగా నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, ఎమ్మార్పీ ధరకు మించి విత్తనాలు, పురుగుల మందులు,ఎరువులు అమ్మకూడదని సూచించారు. ఎవరైనా వ్యక్తులు, అనధికారికంగా గ్రామాల లోకి తెచ్చి అమ్మినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని, ఎవరయినా దొంగతనంగా వాహనాలలో నకిలీ విత్తనాలు తెచ్చి గ్రామాల్లో అమ్ముతున్నట్లు తెలిస్తే వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న ఆర్‌టిఐ కమిషనర్

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 26*

మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల



వేణుగోపాల స్వామి దేవాలయంలో సోమవారం రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ కమీషనర్ పి.వి.శ్రీనివాస్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. దేవాలయ ప్రాంగణంలో కలియ తిరిగి అద్భుతమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తూ ఎంతో ఆధ్యాత్మిక ప్రశాంతతను పొందామని అన్నారు.

## నర్సిరెడ్డి అకాల మరణం బాధాకరం - మంత్రి కోమటిరెడ్డి..



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 26*

మండలంలోని నెమ్మాని గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ గంట్ల నర్సిరెడ్డి సోమవారం అకాల మరణం చెందారు.రాష్ట్ర రోడ్డు ,భవనాలు మరియు సినియాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆయన భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చాంరు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజి ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి ,ధార యాదయ్య, తెలుసూరి నరసింహ, దూదిమెట్ల వెంకటేశ్వర్లు తదితరులు నర్సిరెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు.

## 269వ రోజునా కొనసాగుతున్న అన్నదానం




*నార్కట్‌పల్లిప్రభాతవార్త మే 26*

మండల కేంద్రంలో మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం కార్యక్రమం 269 వ రోజుకు చేరుకుంది.సోమవారం మండలంలోని నైయిబై వాస్తవ్యులు పైళ్ళ వెంకట్ రెడ్డి సునీత పెళ్ళిరోజు సందర్భంగా నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి మనం స్వచ్ఛంధ సంస్థ ద్వారా అన్నదానం చేశారు. ఇక్కడ మొదటి సారి అన్నదానం చేయడం చూసాక నిజమైన నిస్సహాయులు బిక్షాటన చేసే వారి ఆకలీతో వున్నవారు కడుపు నిపింటం ఇదే పుణ్యకార్యం గా భావిస్తున్నాను ఇకనుండి మా ఇంట్లో ఎలాంటి ముఖ్య రోజులు ఉన్నా ఇలాగే అన్నదానం చేస్తాము అని దతలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు సంకల్పాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పైళ్ళ వెంకట్ రెడ్డి,శివ రెడ్డి,సోమ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## షేక్ మదర్ సాహెబ్ మృతి

*రాజాపేట, మే 26 ప్రభాతవార్త*



రాజపేట మండలం పాముకుంట మధిర గ్రామమైన కాశగూడెం కు చెందిన మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ మదర్ సాహెబ్ అనారోగ్యానికి తో బాధపడుతూ సోమవారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేశారు.

## గ్రామదేవతల గుళ్లకు విరాళాలు అందించిన దాతలు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 26*

ఈ నెల 29 నుండి 31 వరకు నిర్వహించనున్న గ్రామ దేవతల ఆలయాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలలో గ్రామస్థులంతా పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు.సోమవారం నాలుగు గ్రామదేవతల గుళ్ళకు తమ వంతు విరాళంగా పాటి వెంకట్ రెడ్డి 5,116 రూపాయలు,కంచోజు విష్ణుమూర్తి 5,016 రూపాయలు, కర్నాటి శ్రీనివాస్ 5,116 రూపాయలు, చెంచల బాబురావు,యాదగిరిలు10,100 రూపాయలు, సామ మహేశ్వర్ రెడ్డి 5,000 రూపాయలు, ఆకుల సుబ్రహ్మణ్యం 5,000 రూపాయలు విరాళంగా ఇచ్చినారు.విరాళాలు అందజేసిన దాతలకు కమిటి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, దాతలు మరింతగా ముందుకు వచ్చి ఆలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య, సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, రాధారపు భిక్షపతి, సామ కొండల్ రెడ్డి, పుల్లెంల ముత్తయ్య, ఇడుకుల్ల బిక్షమయ్య, కొప్పు శ్రవణ్, ఖమ్మంపాటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతమ్మ మృతి పట్ల సంతాపం



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 26*

మండలంలోని గోపులాయిపల్లి గ్రామానికి చెందిన నార్కట్పల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు బెల్లి పార్వతమ్మ అకాల మరణం చెందారు.సోమవారం మాజి జెడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పలువురు నాయకులతో ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధార యాదయ్య ,తాజా మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం ,చిన్న భద్రాచలం, గోసుల సుదర్శన్ ,వల్లం మల్లేష్, బెల్లి వీరయ్య, బెల్లి గణేష్ ,మచ్చ లింగస్వామి, తెలుసురి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నర్సిరెడ్డికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వేముల

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 26*



నెమ్మాని గ్రామ తాజా మాజీ సర్పంచ్ గంట్ల నర్సిరెడ్డి భౌతికాయానికి పూలమాల వేసి నివాళుల ర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు శాసన సభ్యులు వేముల వీరేశం.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి సంతాపం తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో మాజి జడ్‌పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,జిల్లా నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, మండల గ్రామ నాయకులు నివాళులు అర్పించారు.

# ప్రమాదకరంగా మారిన పాలన



నడిగూడెం, మే 26, ప్రభాతవార్త: నియంత పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ ఈ దేశానికి అత్యంత ప్రమాదకరంగా తయారయ్యారని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం నడిగూడెం మండల శ్రీరంగాపురం గ్రామంలో లో ఎస్కే సైదా హుస్సేన్ అధ్యక్షన జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ సార్వభౌమాధికారాన్ని నియంతృత్వంగా ప్రధాని నరేంద్ర మోడీ వాడుకుంటున్నారని విమర్శిం చారు. బిజెపి ఆర్ఎస్ఎస్ కనుసైగల్లో దేశ ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉద్రిక్తత వాతావ రణాన్ని నెలకొల్పుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యహితంగానే మతోన్మాద పాసిజ మును అడ్డం పెట్టుకొని ఎన్నికలు, పార్లమెంటు వ్యవస్థలో మతఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. పాకిస్తాన్. యుద్ధం చేయడం హిందు వాదులు మోడీని బలపరిచిన , చివరికి అమెరికా అధ్యక్షుడు ట్రంఫ్ చెప్పినంకనే మోడీ యుద్ధం ఆపారన్నారు . 370 ఆర్టికల్ రద్దుపర్చిన నేపథ్యంలో దేశంలో తలెత్తిన విభేదాలను పరిష్కరించలేక యుద్ధం వాతావరణాన్ని ఉరికొల్పడం కుట్ర దాగిందన్నారు. పహల్గాం దేశ పౌరులపై దాడి చేసిన ఉగ్రవాదులను పట్టుకోలేక పోయారని దేశం మొత్తం కోడై కూస్తుందన్నారు. నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో మోకరిల్లుతున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. అంతేగాక భారతదేశంలో పౌరులుగా ఉన్న మావోయిస్టులను వందలాది మందిని పొట్టన పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు, ఈ దేశ హోం శాఖామంత్రి 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను లేకుండా అంతమందిస్తామని జెడ్ లైన్ పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఈ దేశంలో సమస్యలను తీర్చలేక ఆర్థిక అసమాన తలను పరిష్కరించకుండా భూ పంపిణీ పరిష్కారం కాకుండా, బడా పెట్టుబడిదారీ విధానాన్ని వ్యవస్థను పెంచి పోషిస్తూ వారు చెప్పిన విధంగా నరేంద్ర మోడీ మోకరిల్లుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో 420 హామీలు, ఆర్ గ్యారంటీలు ప్రజలకు ఇచ్చి నేటికీ అమలు చేయకుండా నిధుల కొరత పేరుతో పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా హామీలను అమలు చేయాలని లేకుంటే ప్రభుత్వంపై ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర సంక్షోమంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అక్క తమ్ముడు లేఖ పేరుతో కొత్త నాటకానికి తెర లేపారని, ఆ లెటర్ ముందు పెట్టి కుటుంబ పాలనలో పోగు చేసుకున్న సంపాదన బయటకు రాకుండా నాటకం ఆడుతున్నట్లుగా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న పార్టీలు ప్రజల కోసం పనిచేయాలి తప్ప వ్యక్తిగత విమర్శలతో కుటుంబ తగాదాలతో రాష్ట్ర రాజకీయాలను భ్రష్టు పట్టించవద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఎస్కె సైదా, మండల కమిటీ సభ్యులు, ఏనుగుల వీరాంజనేయులు, ఎస్కే లతీఫ్ బాబు,ఎస్కే మస్తాన్, కాసాని కిషోర్, పి హనీఫ్, రేఖ తిరపయ్య, కన్నబోయిన సైదులు, సంపతి పిచ్చయ్య, మల్లెల వెంకన్న, కేశగాని భద్రయ్య, వీరబోయిన సైదులు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు



కోదాడ వార్త

## అంగరంగ వైభవంగా గుర్రప్ప జాతర



నడిగూడెం, మే 26, ప్రభాతవార్త: మండలంలోని రామాపురం ఊర చెరువు కట్టపై రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న,పురాతన మర్రిచెట్టు వద్ద వెలసిన, యాదవుల కుల ఆరాధ్య దైవమైన శ్రీ బాల గుర్రప్ప దేవాలయం వద్ద మూడేళ్లకు ఒకసారి జరిగే జాతర అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది మహిళ భక్తులు బోనాలతో తరలి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న రామాపురం బాలగుర్రప్ప దేవాలయం, దినదినాభివృద్ధి చెందుతుంది. ప్రతి ఆదివారం పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. బాల గుర్రప్ప తో పాటు లింగమంతుల ,చౌడమ్మ ,సరస్వతి , శ్రీకృష్ణుడు, ఇటీవల కాలంలో గ్రామస్తులు నూతనంగా నిర్మించారు. మూడేళ్లకి ఒకసారి జరిగే ఈ జాతరకు గ్రామస్తులు పార్టీలకు, కులమతాలకు అతీతంగా బంధువులను పిలుచుకొని, జాతర నిర్వహిస్తుంటారు. వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకుంటారు. గతంలో అనేకసార్లు ఊడల మర్రిగా పేరుపొందిన గుర్రప్ప గుడి వద్ద టెలిఫిల్మ్స్ షూటింగ్స్ నిర్వహించారు. మూడేళ్లకు ఒకసారి జరిగే జాతరలో పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొంటారని పూజారులు గంధం కోటయ్య ,వెంకటేశ్వర్లు, మల్లయ్యలు తెలిపారు.

# సిపిఎం పార్టీకి చేసిన సేవలు మరువలేనివి



మునగాల మే 26 ప్రభాతవార్త: ములకలపల్లి కుమారి సిపిఎం పార్టీకి చేసిన సేవలు మరువలేనివని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి .సైదులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మొలకలపల్లి. కుమారి మృతి చెందడంతో భర్త సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములు పార్టీ నాయకుడిగా ఎదగడం లో కుమారి పాత్ర మరువలేనిది అన్నారు. పార్టీ నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా తన భర్త ఎన్నికై ప్రజాసేవలో ఉన్నప్పుడు ఆమె ఎంతో ఓపికగా ఉంటూ అన్ని విధాలుగా ఆయనకు సహకరించిందన్నారు. ఇంటికి వచ్చే నాయకులకు, కార్యకర్తలను ఆప్యాయతగా పలుకరిస్తూ ఉండేదన్నారు. చనిపోయేంతవరకు పార్టీ సభ్యురాలుగా కొనసాగారని, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘాలకు సహాయ సహకారాలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ జంపాల .స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆరే రామకృష్ణారెడ్డి, సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి నందిగామ.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంలో బడిబాట



నడిగూడెం, మే 26, ప్రభాతవార్త: మండలం లోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సంవత్సరం టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు 100!! ఉత్తీర్ణత సాధించినట్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డర్రా ఉపేందర్ తెలిపారు. విద్యార్థులకు ఫ్రీ బుక్స్, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, స్కాలర్షిప్, ఆహ్లాద కరమైన వాతావరణంలో డిజిటల్ విద్యాబోధన అందిస్తున్నట్లు తల్లిదండ్రులకు వివరించారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై చైతన్య యాత్ర



నడిగూడెం, మే 26, ప్రభాతవార్త: సహజసిద్ధ పద్ధతులతో వ్యవసాయం చేయవచ్చని నడిగూడెం కు చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) తెలిపారు. సోమవారంనారాయణపురం, సిరిపురం, వల్లాపురం, శ్రీరంగాపు రం గ్రామాలలో స్వచ్ఛందంగా నిర్వహించిన ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రలో మాట్లాడారు. ఈ సందర్భంగా భూసారం పెరగాలంటే పచ్చిరొట్ట పంటలైన జీలుగ, జనుము, పిల్లి పెసర సాగు చేయాలని, పశువుల ఎరువు వేయాలని, జీవామృతం వాడాలన్నారు. ఎలాంటి పెట్టుబడి లేకుండా సాగు చేయవచ్చన్నారు. ప్రతి రైతు వచ్చే సీజన్ నుండి ఒక అర ఎకరం లేదా ఒక పెద్ద మడిలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొని గోపయ్యను అభినందించారు.

## అనాధాశ్రమంలో మజ్జిగ పంపిణీ

మునగాల మే 26 ప్రభాతవార్త



ముకుందాపురం అనాధాశ్రమంలో తాడ్వాయి చెందినమాతంగి .అంబేద్కర్ పెద్ద కూతురు సహస్ర పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. అంబేద్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంతోషకర వేడుకలను అనాథల మధ్య జరుపుకున్నట్ల యితే వారికి ఒకరోజు భోజనం పండ్లు మజ్జిగ జ్యూస్ పంపిణ చేపట్టినట్లం ఐతే వారికి కూడా కడుపు నింపిన వారు అవుతారన్నారు.ఈ కార్యక్రమ ంలో ఠి.శి.బాబు జిల్లేపల్లి గోపి నిర్వహకూరాలు నాగిరెడ్డి. విజయమ్మ ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చదువుల్లో మార్పులు రావాలి

.కోదాడ, మే 26, ప్రభాతవార్త:



తెలంగాణ చదువుల్లో మార్పులు రావాలని తెలంగాణ పౌర స్పందన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు,తాజా మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో విద్యా వైద్యం ప్రభుత్వ బాధ్యత అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రచార జాత కోదాడకు చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల విద్య తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. ప్రభుత్వం సమూలమైన మార్పులతో తగు చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వ బడులు నిలబడతాయన్నారు. ప్రభుత్వ బడులు నిలబడాలంటే చదువుల్లో అంతరాలు పోవాలని, ఉన్నోడి పిల్లలైనా లేనోడి పిల్లలైనా ఒకే బడిలో చదవాలన్నారు. అంతరాలు లేని చదువుకై అందరూ మాట్లాడాలని పిలుపునిచ్చారు. పౌర స్పందన వేదిక ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు కృషి చేస్తుందని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రచార జాత ద్వారా ప్రజలకు చైతన్యం కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు ఇందులో భాగంగా నల్గొండ నుండి బయలు దేరిన యాత్ర నకిరేకల్, సూర్యాపేట కోదాడ డివిజన్లకు చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ఏ మంగ జిల్లా అధ్యక్షులు ఆర్ ధనమూర్తి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుర్ర పుల్లా రెడ్డి, కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బుర్ర సుధారాణి , జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటరమణ, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు , ఎన్ నాగేశ్వరరావు, పాండు రంగ చారి, జిల్లా టీఎస్ యుటిఎఫ్ డివిజన్ బాధ్యులు ఆంజనేయులు బాబు వెంకటేశ్వర్ రెడ్డి బచ్చయ్య మోతిలాల్ ఖాజామీయా మైసయ్య సైదిరెడ్డి ,నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

నడిగూడెం, మే 26, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన బిజెపి సీనియర్ నాయకులు ముప్పా చినకొండయ్య అనారోగ్యంతో బాధపడుతుండడంతో సోమవారం బిజెపి నాయకులు ఆయనను పరామర్శించారు. బిజెపి రాష్ట్ర నాయకురాలు బందారు కవితా రెడ్డి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయనకు అందించారు. తొందరగా కోలుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బందారు వీరబాబు యాదవ్, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూడాలని కలెక్టర్ కు వినతి

*బీబీనగర్, మే 26 ప్రభావతం వార్త:*

మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలోని ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కాకుండా చూడాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన చెరుకు భాస్కర్ గౌడ్ సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కొండమడుగు పరిధిలోగల చత్రఖాని గూడెంలో గల ప్రభుత్వ భూమి( చిలకమ్మ బోడు) గతంలో ప్రభుత్వ అధికారులు సర్వే నిర్వహించి హద్దురాలు ఏర్పాటు చేశారు. కొంతమంది కబ్జాదారులు ప్రభుత్వ భూమిని కబ్జాలకు పాల్పడుతున్నారని గ్రామ పంచాయతీ కార్యదర్శి కి తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గత సంవత్సరం హెల్త్ సబ్ సెంటర్ కు నిధులు మంజూరు అయ్యాయని, భవన నిర్మాణాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలా సేకరణకు వెళ్లిన ఏ. ఈ ని కబ్జాదారులు అడ్డుకున్నారని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి తో పాటు ప్రత్యేక అధికారి తెలియజేసినప్పటికీని తమకేమీ తెలియదు అన్నట్టు పట్టించుకోవడంలేదని ఫిర్యాదులో



పేర్కొన్నారు. గతంలో సర్పంచులు తమకు ఇక్కడ ఇంటి స్థలాలు కేటాయించారని కబ్జాదారులు నకిలీ పత్రాలు చూపిస్తూ వందల గజాల భూమిని కబ్జాకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూడాలని, విలువైన ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. కబ్జాదారులపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజా అవసరాల కొరకు ప్రభుత్వ హెల్త్ సబ్ సెంటర్ నిర్మించేందుకు స్థలానికి కేటాయించాలని కోరారు.

## కాలుష్య పరిశ్రమను మూసివేయాలని కలెక్టర్ కు వినతి

*బీబీనగర్, మే 26 ప్రభాతవార్త:*

మండలంలోని మహాదేవపురం గ్రామ పరిధిలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం సమీపంలో గల మిస్సర్స్ ఈకో నేచురల్ కెమికల్ పరిశ్రమ విచ్చలవిడిగా కాలుష్యం వదలడంతో గ్రామానికి చెందిన ప్రజలతోపాటు, ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు రోగాల బారిన పడుతున్నారని, పరిశ్రమను తక్షణమే మూసివేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కు ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి తో పాటు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామానికి ఆలయానికి అతి సమీపంలో ఏర్పాటుచేసిన ఈకో నేచురల్ పరిశ్రమ యాజమాన్యం ప్రతిరోజు విచ్చలవిడిగా తమ ఇష్టారాజ్యంగా కాలుష్యాన్ని వదలడంతో మహదేవపురం గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాలుష్య బారిన పడి అనారోగ్యాలకు గురవుతున్నారని



ఫిర్యాదులో పేర్కొన్నారు. నిత్యం ఆలయానికి వచ్చే భక్తులు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమను తక్షణమే మూసివేయాలని ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో దండెం ప్రభాకర్, దండెం రాములు ఎలిమినేటి స్వామి రెడ్డి, బాదిని ఆంజనేయులు, మూల స్వామి గౌడ్, చెవుల పద్మా రెడ్డి, చెవుల నరేందర్ రెడ్డి, చెవుల కర్ణాకర్ రెడ్డి, మునిగళ్ళ జంగయ్య ఉన్నారు.

## వెంకటేశ్వర చారికి లీడర్స్ అవార్డు తో ఘనంగా సన్మానం

*రామన్నపేట, మే26 ప్రభాతవార్త*

చెందిన బిజెపి జిల్లా నాయకుడు కన్నెగంటి వెంకటేశ్వర చారి కి లీడర్స్ అవార్డుతో రాష్ట్ర విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారు ఆదివారం ఆయనకు అందించి ఘనంగా సన్మానించారు. విశ్వకర్మల భాగస్వామ్యం రాజకీయాలలో పెంపొందించేందుకు విశ్వకర్మ నాలెడ్జ సెంటర్ ఆధ్వర్యంలో నాయకత్వ లక్షణాలు కలిగిన విశ్వకర్మలను గుర్తించి హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పలువురిని సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాధుల పుష్పగిరి చారి ఇప్పటికే 14 రాష్ట్రాలలో 410 మందిని విశ్వకర్మ లీడర్స్ను గుర్తించి ఈ అవార్డులు అందించినట్లు ఆదివారం కన్నెగంటి వెంకటేశ్వర్లు చారి విలేకరులకు తెలిపారు. అందులో భాగంగా రామన్నపేట నుండి తనను ఎన్నికలు చేసినట్లు, ఈ సందర్భంగా ప్రస్తుత ఏసిపి కిరణ్ కుమార్ చారి



మేమంటో, శాలువతో సత్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర చారి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నుండి పార్లమెంటు ఎన్నికల వరకు అన్ని రంగాలలో విశ్వకర్మలో ముందుండాలని, రాబోవు స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామం నుండి విశ్వకర్మల ప్రాతినిధ్యం ఉండాలని, అలాగే విశ్వకర్మ కార్పొరేషన్ సాధించుకునే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా బెల్లి లలిత వర్ధంతి వేడుకలు ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

*భువనగిరి రూరల్ మే 26 ప్రభాతవార్త*

:ప్రజాసంఘాల అద్వర్యం లో సోమవారం తెలంగాణ మలిదశ ఉద్యమ గానకోకిల బెల్లి లలిత 26వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమం లో తన ఆట పాటలతో తెలంగాణ భావజాలన్నీ ఊరురా వ్యాప్తి చేసి, ప్రజలని చైతన్య పరచి,తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ప్రాణాలు అర్పించి లేడి గద్దర్ గా, తెలంగాణ గాన కోకిలగా ఉద్యమకారుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆమె ఆట, పాట, పోరాటం, త్యాగం మనకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే రాష్ట్రంలో గుట్కా, సారా నిషేధించాలని అప్పుడే ఆమె ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు. భువనగిరి లో, ట్యాంక్ బండిపై ఆమె విగ్రహన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆమె ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లి సూర్య ప్రకాష్, పార్లమెంట్ ఇన్చార్జి క్యామ మల్లేష్, పోతం శెట్టి వెంకటేశ్వర్లు,బీరు మల్లయ్య,రాజారాం యాదవ్, కొనపురి కవిత, మేక లలిత,తంగలపల్లి రవి,బెల్లి చంద్రశేఖర్,ప్రమోద్ కుమార్,బట్టు రాంచంద్రయ్య,కిరణ్, వాసు కే యాదవ్, వెన్నెల, బత్తుల సిదేశ్వర్, బోనగిరి శ్రీనివాస్,పుట్ట వీరేష్, గుండెబోయిన సురేష్,నక్కల చిరంజీవి, మహేష్ యాదవ్ పవన్,అయోధ్య, రచ్చ శ్రీనువాస్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ కు ఎంపికైన లక్ష్యా స్కూల్ విద్యార్థి

*హాలియా, ప్రభాతవార్త, మే 26:*

ఈ నెల 28, 29, 30 తేదీలలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ కి హాలియాలో లక్ష్యా స్కూల్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ సాత్విక్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ అభినందిస్తూ విద్యార్థులను చదువులకే కాకుండా క్రీడల పరంగా ప్రోత్సహిస్తే వాళ్ళ గొప్ప ప్రతిభను కనబరిచి ఉన్నత స్థాయిలకు ఎదుగుతారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నాగేండ్ల విజయ భాస్కర్ రెడ్డి, నర్వనేని సతీష్, ప్రధానోపాధ్యాయుడు అనుముల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి రవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయు లు , తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.



## ఘనంగా బెల్లి లలిత వర్ధంతి వేడుకలు

*బీబీనగర్, మే 26 ప్రభాతవార్త:*



మలిదశ ఉద్యమ నాయకురాలు, ఉద్యమ గాయకురాలు బెల్లి లలిత 26వ వర్ధంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలో గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమం ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు రాజారాం యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ లు వర్ధంతి వేడుకల్లో పాల్గొని వారు మాట్లాడుతూ వెల్లి లలిత మలిదశ ఉద్యమంలో తన ఆటపాటలతో తెలంగాణ భావజాలాన్ని ఊరూరా ఏర్పాటు చేసిన సభలలో ద్వారా ప్రజల్ని చైతన్యపరిచారు. తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. బెల్లి లలిత విగ్రహాన్ని ట్యాంక్ బాండ్ పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపురి కవిత నాయకులు గూదే శ్రీశైలం, మంగ అశోక్, పర్వతం శ్రీశైలం యాదవ్,పేర బోయిన లక్షీ మ్మనారాయణ, హుస్సేన్, సోమ నరసింహ్మా, సోమ మహేష్, వంగాల కృష్ణ ప్రసాద్, మద్దూరి జంగయ్య, రాములు గౌడ్ , దేవరకొండ శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర విచారణకు ఆదేశించిన జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ బాధ్యులైన సిబ్బందికి మెమోలు జారీ

*భువనగిరి, మే 26 ప్రభాతవార్త :*

ఎక్సైజ్ శాఖకు మచ్చ తెచ్చే తరహాలో వ్యవహరిస్తే బాధ్యులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షి ంచకుండా శాఖాపరమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ సూపరిండెంట్ విష్ణుమూర్తి హెచ్చరించారు. "ముంజల అమ్మాలంటే మామూళ్లు ఇవ్వాల్సిందేఖిఖి అనే శీర్షికతో వార్తలో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ స్పందించారు. సంఘటనకు బాధ్యులైన సిఐ ,ఎస్ఐ ,కానిస్టేబుల్ లకు మెమోలు జారీ చేయడంతో పాటు అందుకు బాధ్యులైన డ్రైవర్ ను విధుల నుంచి తొలగించాలని ఆదేశించినట్లు ఎక్సైజ్ సూపరిండెంట్ తెలిపారు. సంఘటనకు కారణమైన వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి నివేదిక తెప్పించుకోవడం జరుగుతుందన్నారు

## బడిబాటను విజయవంతం చేయాలి

*ఆత్మకూరు(ఎం) మే 26 ప్రభాతవార్త:*

బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రధానోపాధ్యాయులు మిరియాల దామోదర్ అన్నారు. మండలంలోని కూరెల్ల గ్రామంలో ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులతో సమావేశంను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కూరెళ్ళ గ్రామం విద్యారంగంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. మున్ముందు కూడా మంచి ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. బడిబాటలో భాగంగా గ్రామంలోని బడీడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్, హై స్కూల్ ఉపాధ్యాయులు కొంతం శ్రీను, జానయ్య, వెంకన్న, సురేందర్, అండాలు, రామానుజమ్మ, రాజయ్య, ఏఎన్ఎం రాణి తదితరులు పాల్గొన్నారు.



# హౌస్ ప్లానర్‌కు సర్వేయర్ కిట్టు అందించిన కలెక్టర్ త్రిపాఠి




**కొండమల్లేపల్లి,26మే,ప్రభాతవార్త:** భూ భారతి చట్టం అమలులో భాగంగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం సర్వేయర్ల నియామక ప్రక్రియ చేపట్టిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ భవనంలో సర్వేసెటిల్మెంట్,భూమి రికార్డులశాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్‌ల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.సర్వేయర్ల నియామక ప్రక్రియలో ఎంపికైనవారికి మహాత్మాగాంధీ యూనివర్సిటీలో మే 26నుండి జులై 26 వరకు రెండు నెలలపాటు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.భూ సమస్యలు ఇతర భూ వివాదాల పరిష్కారానికి రిజిస్ట్రేషన్‌ల సమయంలో భూ నక్ష సమర్పించాలని ప్రభుత్వం నిబంధన విధించిందన్నారు.అయితే ప్రభుత్వ సర్వేయర్ల కొరత దృష్ట్యా లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని,ఈ నియామకంవల్ల గ్రామీణ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని,భూ వివాదాలు పరిష్కరించాలన్న ప్రభుత్వ ఆశయం కూడా నెరవేరుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి మండలానికి చెందిన డ్రీమ్ హోమ్స్ ప్రొప్రైటర్ హౌస్ ప్లానర్ షేక్ ఫయాజ్‌కు కలెక్టర్ ఇలా త్రిపాఠి సర్వేయర్ కిట్టును అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ల్యాండ్ సర్వే అనిత,డిఐ రమణయ్య,మండలసర్వేయర్ స్వప్నతోపాటు జిల్లాలోని అన్ని మండలాల సర్వేయర్లు,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు



**చండూరు,26మే,ప్రభాతవార్త:** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో చండూరు సబ్‌స్టేషన్ ఆవరణలో సోమవారం మేడేను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎన్.వెంకటయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా కార్యదర్శి ఎన్.వెంకటయ్య హాజరై మాట్లాడుతూ రాజకీయ పార్టీలతో సంబంధంలేకుండా నిరంతరం విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ 1104 యూనియన్ అన్నారు.సంస్థలో విద్యుత్ కార్మికులు నిరంతరం కష్టపడి 24గంటలు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నారని అన్నారు.ఆర్టిజన్ కార్మికులకు గ్రేడ్‌లవారిగా ప్రమోషన్లు,జూనియర్ లైన్‌మెన్‌ల పోస్టులు భర్తీ చేసి,లైన్‌మెన్‌ల పనిభారం తగ్గించాలని,సంస్థలో పని చేస్తున్న కార్మికులం దరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.అనంతరం ఇతర యూనియన్లనుండి 1104 యూనియన్‌లో జిల్లా కార్యదర్శి వెంకటయ్య ఆధ్వర్యంలో రాములు చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహణ అధ్యక్షులు,డివిజన్ కార్యదర్శి టి.శ్రీనివాసులు, డివిజన్ అధ్యక్షులు రాంబాబు,డివిజన్ అదనపు కార్యదర్శి ఆర్.బాలు నాయక్,జాయింట్ కార్యదర్శి అయూబ్,డిస్కం ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.ముత్తయ్య,డివిజన్ కోశాధికారి యండి షరీఫ్‌పాషా,చండూరు సెక్షన్ లీడర్ నజ్జుపాష,ఎల్లేశం,ముత్యంరెడ్డి,దోటి శ్రీను,చంద్రమౌళి,వంగూరి వెంకన్న,సైదులు,యాసిన్,పరమేష్,హరిలాల్,రవేష్,నర్సింహ,సురేష్,ఆంజనేయులు,రామకృష్ణ,భీమార్జున్,మధు,తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయంగా రహదారి ...అసౌకర్యానికి గురవుతున్న ప్రజలు ...అధికారులు స్పందించాలి-.కర్నాటి




**గట్టుప్పల్,26మే,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మండలంలోని అంతంపేట మీదుగా లచ్చమ్మ గూడెం వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగామారి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ రహదారి పరిస్థితిపై సిపిఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం ఆవేధన వ్యక్తం చేశారు.కొత్తగా ఏర్పడిన గట్టుప్పల మండలానికి ఇప్పటివరకు మౌలిక సదుపాయాల కొరత ఉందని,ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ రోడ్డు ప్రమాదకరంగా ఉందన్నారు.,ద్విచక్రవాహనదారులకు ఒక సవాల్‌గా మారిందని,ఇది కేవలం రవాణా సమస్య మాత్రమే కాదని, అభివృద్ధికి ఆటంకంగా మారుతోందని ఆయన అన్నారు.ఇదే కాకుండా మండలంలో తాగునీటి సమస్య,ప్రాథమిక అవసరాలు కొరవడినాయని ప్రభుత్వం వెంటనే స్పందించి సౌకర్యాలు కల్పించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఉధ్యమాలు ముమ్మరం చేస్తామని,అవసరమైతే సంతకాల సేకరణ జరిపి పెద్ద ఎత్తునన నిరసనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ప్రజల గోడు పట్టించుకొని డబుల్‌రోడ్డు నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించి శాశ్వత పరిష్కారం అందించాలని కోరారు.

## ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలి



**కట్టంగూర్, మే 26, ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు దైవభక్తినీ కలిగిఉండాలని, దైవచింతనతోనే మానసిక ప్రశాంతత ప్రతి ఒక్కరిలో చేకూరుతుందని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్న రాజ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పందెనపల్లిలో మాజీ సర్పంచ్, టిఆర్ఎస్ మండల నాయకులు ముప్పిడి యాదయ్య ఇంట్లో జరిగిన ఎల్లమ్మ పండుగ, మల్లన్న పండుగ కార్యక్రమానికి ఆయన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసన్న రాజ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, మేకల రమేష్, చిట్యాల రాజిరెడ్డి, చెరువుగట్టు గ్రామ మాజీ సర్పంచ్ బాలకృష్ణ, పాశం సత్తిరెడ్డి, గజ్జి రాములు, ముప్పిడి పర్వతాలు, గద్దపాటి యాదగిరి, తండు సోములు గౌడ్, గుండగోని మల్లయ్య పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ అరుణ



**ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :** ఖమ్మం రూరల్ మండలం సబ్ రిజిస్టార్ కార్యాలయం లో ఏసీబీ డీస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఓ వ్యక్తి నుండి 30,000 లంచం తీసుకుంటు రూరల్ సబ్ రిజిస్టర్ అరుణ ఏసీబీ అధికారులకు చిక్కారు. ఓ డాక్యుమెంట్ రైటర్ ద్వారా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కోసం రూ.50 వేల డిమాండ్ చేసి రూ.30 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ వై రమేష్ తెలిపారు. మొదట యాభై వేలు డిమాండ్ చేసి రూ.30 వేల తీసుకునేందుకు అంగీకరించినట్లు తెలిపారు

## మునుగోడు




## సిఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు టిఆర్ఎస్ నాయకులకు లేదు



**మర్రిగూడ,26మే,ప్రభాతవార్త:** తప్పుడు విధానాలను రాష్ట్ర ప్రజలకు నేర్పిన ఘనత టిఆర్ఎస్ నేతలకు ఉందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు,మర్రిగూడ మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య అన్నారు.సోమవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ పదేళ్ల పరిపాలనలో ప్రజా సమస్యలను ముందుగా పరిష్కరించలేకపోగా,ఇతర పార్టీల నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆయన విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు టిఆర్ఎస్ నాయకులకు లేదని,విమర్శించే ముందు గతాన్ని గుర్తు చేసుకొని మాట్లాడాల్సి బాధ్యత ఉందని అంటూ,రేవంత్‌రెడ్డిపై విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు.గత పదేళ్లుగా టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి సమావేశాలకు,ఉద్యోగ,నిరుద్యోగుల నిరసకు ఒకరోజు ముందుగానే అరెస్టు చేసిన దాఖలాలు గుర్తుచేసుకుని మాట్లాడాలన్నారు.రాష్ట్ర ప్రజలను గత ప్రభుత్వం పెడదారిన పట్టించిందే కాకుండా అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న సిఎం రేవంత్‌రెడ్డిని విమర్శించడం మానుకోవాలని టిఆర్ఎస్ నాయకులకు ఆయన హితవు పలికారు.

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**గట్టుప్పల్,26మే,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మండలంలోని తెరటుపల్లి,కమ్మగూడెం గ్రామాలకు చెందిన సిఎం సహాయనిధి లబ్దిదారులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సిఎం సహాయనిధి చెక్కులను ఆయా గ్రామాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు సోమవారం అందజేశారు.తెరటుపల్లి గ్రామానికి చెందిన వరికుప్పల యాదయ్యకు రూ.60వేలు,పబ్బు పాపమ్మకు రూ.60వేలు,బొడ్డుపల్లి సైదులుకు రూ.49వేలు,అదేవిదంగా కమ్మగూడెం గ్రామానికి చెందిన మాదాసు బాలకరణ్‌కు 12ఎవేల రూపాయల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు బండారి రాములు, బండారి అంజి,పగిళ్ల కోటి,చిలుకూరి వెంకటేశం,బరిగెల ధర్మయ్య,అశోక్,మండలి శేఖర్, శౌరీలు,గోలి ప్రసాద్,మెరుగు శ్రీను,మాదగోని శేఖర్,తర్సీసు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విగ్రహాల ప్రతిష్టాపనోత్సవ వేడుకలు



**చిట్యాల రూరల్, మే 26, ప్రభాతవార్త** :చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామంలోని ఆర్గానిక్ శ్రీకృష్ణ మందిర్ లో శ్రీ వీరాంజనేయస్వామి, సరస్వతి, వినాయక, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, స్వస్తివాచనం, మంటపారాధన, హోమం నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో ఆలయ నిర్వాహకులు పానుగుళ్ల వెంకటేశ్వర్లు, కల్యాణ్ చౌదరి, అమర్ నాథ్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, నాగకిరణ్, రఘుబాబు, హరికుమార్ రెడ్డి, సందీప్ రెడ్డి, జలెంధర్, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖపై కలెక్టర్ నిఘా కరువు...

## ...జిల్లా వైద్యాధికారుల నిర్లక్ష్యం

-గ్రామీణులకు అందని ద్రాక్షలా మారిన వైద్యం

- గ్రామస్తుల ఆంధోళన,స్పందించని అధికారులు



చింతపల్లి,26మే,ప్రభాతవార్త:

చింతపల్లి మండలంపై జిల్లా వైద్యశాఖ అధికారులు సవితితల్లి ప్రేమ చూపుతున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేసి సుమారు 20రోజులు గడుస్తున్నా జిల్లా అధికారుల్లో ఎటువంటి స్పందన లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ చొరవచూపి వైద్యశాఖపై నిఘాపెంచి, విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా వైద్యాధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సోమవారం ఒక ప్రకటనద్వారా తెలిపారు.పూర్తి వివరాల్లోకి వెళితే...పోలేపల్లి రాంనగర్ పల్లె దవాఖాన ఏఎన్ఎం విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తూ గ్రామాల్లోని వృధ్ధులకు బిపి,షుగర్‌టెస్టులు,మెడిసిన్ అందివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని గ్రామస్తులు అన్నారు.దూ ప్రాంతాల్లోఉన్న తండాల్లో చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేయడానికి వెళ్లకుండా పల్లెదవాఖానాకు రండి వేస్తాను అని,నెలలో రెండు సార్లు పల్లె దవాఖానకు పిలిపించుకుని,అదికూడా ఆమె చెప్పిన సమయంలో రానియెడల వ్యాక్సిన్ వేయకుండా వెళ్లిపోతుందని,ఇదేంటని ప్రశ్నిచినవారిపై దుర్భాషలాడుతూ వితండవాదం చేస్తుందని అన్నారు.ప్రభుత్వం లక్షల్లో జీతాలు వెచ్చిస్తూ పల్లె దవాఖానాల్లో వైద్యసిబ్బందిని నియమిస్తే,వారు విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.వారంలో రెండుసార్లు డ్యూటీలకు వచ్చి వెళుతున్నారని,అదికూడా ఎప్పుడు వస్తారో,ఎప్పుడు వెళతారో కూడా తెలియని పరిస్థితి ఉందని,ఇట్టి విషయంపై పలుమార్లు గ్రామస్తుల ఫిర్యాదులమేరకు పలు వార్త పత్రికల్లో కథనాలు వచ్చినా,మండల జిల్లా వైద్యాధికారులు ఇప్పటికే పలుమార్లు మెమోలు అందజేసినప్పటికీ తన పనితీరు మార్చుకోవడంలేదని,ఆమె స్థానంలో నూతన ఏఎంఎన్‌ను నియమించి,గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని ఈ నెల 14వ తేదీన పోలేపల్లి పల్లెదవఖానా పరిధిలోని 7గ్రామాలకు చెందిన గ్రామస్తులు విటినగర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వంశికృష్ణకు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.ఫిర్యాదు చేసి సుమారు 20 రోజులు గడుస్తున్నా అధికారుల్లో చలనం లేదని,జిల్లా కలెక్టర్ స్పందించి,గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు.లేనియెడల ధర్నాలకైనా సిద్ధమని హెచ్చరించారు.

సిపిఎం సీనియర్ నాయకుడు గంగనబోయిన లింగయ్య కన్నుమూత

## ...లింగయ్య సేవలు మరువలేనివి

గట్టుప్పల్,26మే,ప్రభాతవార్త:



గట్టుప్పల్ మండలంలోని వెల్మకన్నె గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ గంగనబోయిన లింగయ్య అనారోగ్యంతో కన్నుమూశార.సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చాపల మారయ్య,పార్టీ సీనియర్ నాయకులు తలకోల గోపాల్‌రెడ్డిలు లింగయ్య సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.పార్టీ సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆయన పార్టీకోసం చేసిన సేవలు అపూర్వమని,ఆయన మృతి పార్టీకి తీరనిలోటని,ఉధ్యమంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని అన్నారు.సిపిఎం వెల్మకన్నె గ్రామశాఖ తరుపున లింగయ్య కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండల కమిటీ నాయకులు కర్నాటి వెంకటేశం,మర్రిగూడెం సిపిఎం మండల కమిటీ సభ్యులు సలువోజు రామలింగాచారి,గ్రామశాఖ కార్యదర్శి టేకుమట్ల కృష్ణ,పర్షగొని యాదగిరి,పర్షగొనివెంకటేశం,పర్శగొని రాములు,వల్లూరి మల్లయ్య,రేవెల్లి సత్తయ్య,బొల్లపల్లి పుల్లయ్య,కొంక మహేష్,మెరుగు గోపాల్,దోటి దశరథ,గండేటి బ్రహ్మయ్య,కొండ కృష్ణయ్య పాల్గొని లింగయ్య సేవలను స్మరించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య





కట్టంగూర్, మే 26, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండలంలోని కలిమెర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్రా సరళ పేర్కొన్నారు. సోమవారం కలిమెరలోబడి బాట కార్యక్రమంలో భాగంగా హీరోయిన్స్ టీచర్లు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్.యం. సరళ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత ఆంగ్ల భాషలో బోధన అందిస్తూ, వ్యక్తిగత శ్రద్ధ అహ్లాదకరమైన బోధన అందిస్తున్నామన్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పించే ప్రత్యేక వసతులతో పాటు ఉచిత విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సి.హెచ్.రేణుక, ఉపాధ్యాయులు గంజి మరుధ్వతి, సభ్యులు నాగమణి, శోభ, మాధవి, రేణుక, అంగన్వాడి టీచర్లు సరస్వతి, శోభ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కత్తుల యాదయ్య , ఉపాధిహామీ పథకం విబికె మమత,తల్లితండ్రులు ఉపాధిహామీ పథకం సభ్యులు పాల్గొన్నారు.

## త్రివిధ దళాల సైనికులకు వందనం



ప్రభాతవార్త నకిరేకల్ 26

నల్గొండ జిల్లా నకిరేకల్ కడపర్తి రోడ్డు నుండి మెయిన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నాగంబర్షిత్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ నకరికంటి మొగులయ్య, జాతీయ కిసాన్ మోర్చా కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న గారు,నకిరేకల్ పట్టణ అధ్యక్షులు గర్రె మురళీమోహన్, నకిరేకల్ మండల అధ్యక్షులు బుడిగ సైదులు,కేతేపల్లి మండల అధ్యక్షులు పిట్టల వెంకట్, సీనియర్ నాయకులు యానాల శంకర్ రెడ్డి, యానాల శ్రీనివాస రెడ్డి, గుడి గుంట్ల సాయన్న,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒక రోడ్డు వేశారు...మరో రోడ్డు మరిచారు

### ...నాలుగోవార్డుకు న్యాయం జరగలేదని ఆవేదన

గట్టుప్పల్,26మే,ప్రభాతవార్త:



గట్టుప్పల్ మండల పరిధిలోని 4వ వార్డులో ఇప్పటికీ సిసి రోడ్డు నోచుకోక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని సిపిఎం గట్టుప్పల్ టౌన్ కార్యదర్శి కర్నాటి సుధాకర్ ఆవేధన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ హయాంలో ఈ వార్డును పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ఎన్నిసార్లు ప్రజా ప్రతినిధులను కోరినప్పటికీ స్పందన కనబడలేదని అన్నారు.ఒక రోడ్డు వేశారు...మరో రోడ్డు మరిచారు అన్న మాటను ఆయన ఉదహరించారు.వర్షాలుపడితే పలు చోట్ల నీళ్లు నీలిచిపోతున్నాయని,చిన్న చినుకు పడినా రహదారి చిత్తడి అయిపోయి నడవలేని స్థితి ఏర్పడుతుందని ఆయన ఆవేధన చెందారు.ప్రజల ప్రాథమిక అవసరాలు పట్టించుకోని విధానం మార్చాలని,4వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణాన్ని తీక్షణమే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## రోడ్డుపనుల త్వరగా పూర్తి చేయాలి వినతి

మాడుగులపల్లి, మే 26ప్రభాత వార్త

చిరుమర్తి నుంచి, పాముల పాడు మీదుగా, తుంగతుర్తి, కొప్పోలు గ్యాంగ్ క్వార్టర్ ల వరకు ఉన్నటువంటి రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలనీ,పోరెడ్డి గూడెం లో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, వినతి పత్రం అందచేసిన ఆయా గ్రామాల ప్రజలు.అందుకు మంత్రి వెంటనే స్పందిస్తూ రోడ్డు పనులకు సంబంధించి, వెంటనే టెండర్ లను పిలిచి, నెల రోజులలో రోడ్డుపనులను పూర్తి చేయిస్తానని తెలిపారు.

# నకిరేకల్




## సిపిఎం నాయకుల సంతాపం



చిట్యాల, మే 26, ప్రభాతవార్త

సిపిఎం చిట్యాల మండల కమిటీ సభ్యులు మాదరబోయిన వెంకన్న తల్లి పిచ్చమ్మ (78)అనారోగ్యం కారణంగా మరణించటం పట్ల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం ఆమె భౌతిక కాయం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఐతరాజు నర్సింహా, కందగట్ల గణేష్, ఐతరాజు యాదయ్య, కల్లూరి లక్ష ్మయ్య,అవిశెట్టి నర్సింహా, చిర్రబోయిన గట్టయ్య, కొమిడాల గోపాల్ రెడ్డి, కిరణ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన వ్యక్తికి ఆర్థిక సహాయం



... .ప్రభాతవార్త నకిరేకల్ మే 26

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన చందుపట్ల గ్రామానికి చెందిన గాదె అర్జున్ ఆదరణకూడిక కార్యక్రమానికి విచ్చేసి అర్జున్ చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లగాటి ప్రసన్న రాజ్ , హంస ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు చెరుకు లక్ష్మి, అర్జున్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించి అన్నివేళలా మీకు అండదండగా ఉంటామని హామీ ఇచ్చి ధైర్యం చెప్పిన నల్లగాటి ప్రసన్న రాజ్,ఈ కార్యక్రమంలో చందుపట్ల గ్రామ మాజీ ఎంపీటీసీ ఇమ్మడపాక వెంకన్న,చెరుకు వేంకటాద్రి, చెవుగోని శంకర్,వంటేపాక సుందర్, చింతమళ్ళ శ్రీను, పాలడుగు యేసు, మేకల రమేష్, విద్యార్థి నాయకులు జిల్లా సంపత్ కుమార్, సందీప్,హేమంత్, చందు, కృష్ణ, సాయి, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ షటిల్ టోర్నమెంట్..



...!! ప్రభాతవార్త నకిరేకల్ మే 26

జూన్1న ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినం పురస్కరించుకుని యువనాయకులు వేముల విపుల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్గొండ జిల్లా వేములాస్ కబడ్డీ, షటిల్ టోర్నమెంట్ ను ఆదివారం నాడు ప్రారంభించిన,బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పూజర్ల శంభయ్య ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బీరవోలు వెంకటేశ్వరరావు, బొజ్జ సుందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కబడ్డీ షటిల్ క్రీడాకారులు పాల్గొన్నారు

## రైతు ముంగిట్లో అవగాహన సదస్సును జయప్రదం చేయండి

నిడమనూరు ప్రభాతవార్త మే26.

నిడమనూరు మండలం శాఖ పురం గ్రామంలో సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. కంప సాగర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు శాఖాపురం పురం రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చును తగ్గించండి. అవసరం మేరకు రసాయనాలు ఉపయోగించండి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి రసీదు లను భద్రపరచండి కష్ట కాలంలో నష్టపరిహారాన్ని పొందండి సాగునీటిని ఆదా చేయండి భావితరాలకు అందించండి పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి.. శాస్త్రవేత్తలు



లింగయ్య శ్రీధర్లు తెలిపారు మండల వ్యవసాయ అధికారి ముని కృష్ణయ్య మాట్లాడుతూ . అవగాహన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. రైతులందరూ తప్పనిసరిగా రసీదులు పొందాలని తెలిపారు భద్రపరచుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖలో పచ్చిరొట్ట గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ ఏ సుధాకర్ వ్యవసాయ విస్తరణ అధికారి డి విజయ్ చంద్ర,, సిహెచ్ సూర్యనారాయణ,. సిహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

పెద్దవూర మే 26 ప్రభాత వార్త

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే ప్రభుత్వ ధ్యేయం అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో 126 మందికి ఒక కోటి 26 లక్షల 14 వేల 616 రూపాయల,కళ్యాణలక్ష్మి ్మ ,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన బకాయిలను సీఎం రేవంత్ రెడ్డి చెల్లిస్తూ ప్రభుత్వ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు పేదలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూడా ముందు వరుసలో ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి తాజా మాజీ జడ్పిటిసి అబ్బి డి కృష్ణారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్రెడ్డి తాసిల్దార్ జయశ్రీ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పబ్బు గిరి చామల సువర్ణ కత్తి ముత్యాల్ రెడ్డి ఆర్ రైలు దండ శ్రీనివాస్ రెడ్డి హబీబ్ ,ఊరే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనది

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త మే 26

సోమవారం ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల ధ్రువపత్రాల పరిశీలన ,సామగ్రి పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నెల 26 నుండి సుమారు 50 పనిదినాలు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే ,ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు .ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి గ్రామాలు,మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయం లో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లది కీలక పాత్ర అని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని



కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 150 మంది లైసెన్స్ సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు. కాగా జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ల కై మీ సేవ ద్వారా 819 మంది దరఖాస్తు చేసుకోగా, మొదటి విడతన సోమవారం 409 మంది ధ్రువపత్రాలు పరిశీలించడం జరిగింది. 2 వ విడత ఆగస్టులో మరో 410 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.లైసెన్స్ సర్వేయర్లకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఇంచార్జ్ ఏ డి సుజాత,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ రమణయ్య,సూపరింటిండెంట్ రాధాకృష్ణ, తదితరులు హాజరయ్యారు.

## సేంద్రియ ఎరువులు వాడి భూసారాన్ని పెంచుకోవాలి

హాలియా, ప్రభాతవార్త, మే 26:

సేంద్రియ ఎరువులు వాడి భూసారని పెంచుకోవాలని రసానికే ఎరువులను వాడడం వల్ల ప్రతి ఏటా భూసారం తగ్గిపోతుందని అనుముల మండల వ్యవసాయ అధికారి సరిత అన్నారు. సోమవారం అనుమల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని రైతు వేదికలో మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో కిసాన్ సంగోష్టి పీఎం ప్రాణం పథకం లో భాగంగా సేంద్రియ ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన సదస్సు ను నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు వాడి భూసా రాన్నిపెంచుకోవాలని రసాయనిక ఎరువులను వాడడం వల్ల ప్రతి ఏటా భూసారం తగ్గిపోతోందని దీంతో రాబోయే రెండు, మూడు తరాల్లో వ్యవసాయానికి ఉపయోగపడే భూమి ఎక్కడా లేకుండా పోతుందని, అప్పుడు తిండి గింజలు కూడా దొరకడం కష్టమవుతుందని అన్నారు. భూసారాన్ని పరిరక్షి చుకోవాలంటే కృత్రిమ రసాయన ఎరువుల వాడకాన్ని దశలవారీగా పూర్తిగా తగ్గించుకోవాలన్నారు. మన పూర్వీకులు ఆచరించిన సాంప్రదాయ సేంద్రీయ ఎరువులను వాడితే భూసారంని కాపాడుకోవడంతో పాటు పంట దిగుబడి సైతం ఊహించని రీతిలో పెరుగుతుందని అన్నారు. సేంద్రియ ఎరువుల వాడకంతో పండించిన పంట ఉత్పత్తులను భుజించడం వల్ల ఆరోగ్యాలు సైతం మెరుగుపడతాయని, ఆసుపత్రి ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్క పౌరుడు ఏదో ఒక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారని ఇందుకు రసాయన ఎరువులతో కూడిన పంట ఉత్పత్తులను తినడం వల్లనే ఈ అనారోగ్యాలు వస్తున్నాయని అన్నారు. ాకార్యక్రమం లో మద్రాస్ ఫర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మిర్యాలగూడ రామ రావు, ఏ ఈ ఓ నాగయ్య, బ్రహ్మానందరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , రఘుపతి రెడ్డి, కోటిరెడ్డి, భాస్కర్ రెడ్డి, కొండలు,కట్ల సైదులు, ముత్యాలు, ఆవుల రామయ్య, పంగ గోవిందు, మట్టా రెడ్డి, రాజేష్, నర్సి రెడ్డి, చింతరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

## విత్తనాల షాపులో తనిఖీలు

తిరుమలగిరి మే 26 ప్రభాతవార్త.



మండలంలోని ఎరువులు విత్తనాల షాపులో టాస్క్ఫోర్స్ టీం అధికారులు సోమవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ మండ్నలలోని విత్తనాల షాపుల యజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాల విక్రయించాలని చెప్పారు. విత్తనాలు విక్రయించిన సమయంలో రైతులకు బిల్లులు ఇవ్వాలని డీలర్లకు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో తహసిల్దార్ హరిప్రసాద్,, ట్రైని ఎస్ఐ తేజశ్రీ, ఉన్నారు.

## కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

చౌటుప్పల్, మే 26 ప్రభాతవార్త




జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు రోజు కూలీ రూ.600లు ఇవ్వాలని, ఏడాదికి 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న చేపట్టిన కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహా కోరారు. సోమవారం మండలంలోని మందోళ్లగూడెం, ధర్మోజిగూడెం గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధిక సంఖ్యలో తరలి వచ్చి ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో గంగదేవి సైదులు, కొండె శ్రీశైలం, బొజ్జ బాలయ్య, యాట ముత్యాలు, జంగం అంజయ్య, పెంటారెడ్డి, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, చెనబోయిన జ్యోతి, యాదిరెడ్డి, అంజయ్య, అనుజ, కావ్య, బక్కయ్య, స్వప్న, రేణుక, కవిత, రాములమ్మ, అంజమ్మ, బుచ్చమ్మ, జంగమ్మ, జ్యోతి, కృష్ణారెడ్డి, ఎట్టయ్య, యాదగిరి, శ్రీలత, పద్మ, అనిత, నిర్మల, శంకరమ్మ, అనసూయ, మంగ, బుచ్చమ్మ, సునిత, అమృత, పద్మ, ఇద్ర, లావణ్య, శైలజ, జయమ్మ, వసంత తదితరులున్నారు.

## రేవూరు గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న జువారీ సిమెంట్స్

మేళ్లచెరువు మే 26 ప్రభాతవార్త





మండలంలోని రేవూరు గ్రామ అభివృద్ధికి జువారీ సిమెంట్స్ యజమాన్యం మంచి హృదయంతో సహకరిస్తున్నారు. ఇటీవల పుర వీధులకు ఒక దఫా 300 మీటర్ల సిమెంట్ రోడ్లు, మరల రెండవ దఫా 300 మీటర్లు సిమెంట్ రోడ్లను సుమారు రూ.20 లక్షల ఖర్చుతో నాణ్య వంతంగా పుర వీధులను సిమెంట్ రోడ్లతో తీర్చిదిద్దారు. ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడలకు కలర్స్, వాల్ పెయింటింగ్స్ వేయించి పాఠశాలకు కంప్యూటర్లు, ఫర్నీచర్ అందజేశారు. పాఠశాలలు, దేవాలయాలు, పు ర వీధుల అభివృద్ధికి పరిశ్రమ ప్రారంభం నుంచి ప్రతి సంవత్సరం రేవూరు గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న పరిశ్రమ యజమానులను గ్రామ ప్రజలంతా అభినందించి ఆశీర్వదిస్తున్నారు.



# వైకుంఠధామం మోక్షం ఎప్పుడో...

**-ఆఖరి మజిలీ కి నిధులు లేక తిప్పలు... -ఆలేరు మున్సిపాలిటీలో అంతిమ సంస్కారానికి ఇక్కట్లు.**

ఆలేరు మే 26 ప్రభాతవార్త

ఆలేరు నియోజకవర్గ కేంద్రం లో ఆలేరు మున్సిపాలిటీలో అంతిమ సంస్కారానికి ఇక్కట్లు తప్పట్లేదు, ఇదిలా ఉండగా గత ప్రభుత్వంలో టి యు ఎఫ్ ఐ డి సి కోటి రూపాయల నిధులతో అంతిమ సంస్కారానికి వేచించారు, కానీ నేటి వరకు అసంపూర్తిగానే నిర్మాణ పనులు నిలిచిపోయాయి, దీంతో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలను చేసే అందుకు



బంధువులు నానా ఇబ్బంది పడుతున్నారు. మున్సిపాలిటీలో 12 వార్డులు ఉండగా, సుమారు 5530 నివాస గృహాలు, 22,725 మంది జనాభా ఉన్నారు. గత ప్రభుత్వం స్పెషల్ పండుతో ఆధునిక అంగులతో వైకుంఠధామం నిర్మించేందుకు స్పెషల్ ఫండ్ కింద కోటి



రూపాయలు నిధులు మంజూరు చేసింది. దీంతో ఏడాదిన్నర క్రితం నిర్మాణ పనులు చేపట్టారు. అయితే చేసిన పనులు సకాలంలో బిల్లులు రాకపోవడంతో సదరు కాంట్రాక్టర్ అర్ధాంతంగా పనులు నిలిపివేశారు. నిర్మాణ పనులు మొదలుపెట్టి, పనులు పూర్తి కాకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ నీరు, నిలువ నీడ లేక, కరెంటు, తదితర కనీస సౌకర్యాలు లేకపోవడంతో, ఎవరైనా చనిపోతే దాన సంస్కారాలు చేయడానికి వారి బంధువులు స్నానాలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మనిషి చనిపోతే చివరి మజిలీకి అనేక తిప్పలు పడుతున్నారు. 50 శాతం పనులు పూర్తి....ఆలేరు మున్సిపాలిటీ కేంద్రం లో చేపట్టిన వైకుంఠధామం నిర్మాణ పనులు కేవలం 50!! పూర్తయ్యాయని,కానీ, వెయిటింగ్ హాల్, పూజా మండపం, 8 టాయిలెట్లు, కట్టెలు భద్రపరిచే గది, ఆఫీసు రూము, ప్రహరీ, ఫుట్ పాత్, గ్రీనరీ, లైట్లు, ప్రాణాలు చేయడానికి నీటి సౌకర్యం, నల్లాలు ఏర్పాటు చేయాలి కానీ, బర్నింగ్ ప్లాట్ పామ్, భద్రపరిచే గది, వెయిటింగ్



హాల్, టాయిలెట్లు, పూర్తి అయ్యాయని, ఏడాదిన్నర కాలం నిర్మాణ పనులు ని లి చి పో వ డ ం తో వైకుంఠధామం పరిసర ప్రాంతాల్లో కంపచెట్లతో నిండిపోయాయి. అధ్వానంగా మారింది ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, స్పందించి వెంటనే వైకుంఠధామ పనులు పూర్తి చేయాలని స్థానికులు బలంగా కోరుకుంటున్నారు. ఆలేరు మున్సిపాలిటీలో నిధులు లేక అసంపూర్తిగా మిగిలిపోయింది. కమిషనర్ బి శ్రీనివాస్ తెలిపారు..

**అసంపూర్తి వైకుంఠధామాన్ని పూర్తిచేయాలి**

**యాట సతీష్..... స్థానికుడు**



ఆలేరు వ ు న్సి ప ల్ కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న వైకుంఠ ధామం ను పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నామని, అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న వైకుంఠధామాన్ని పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

# ప్రీ ప్రైమరీ తరగతులకు 5 వేల కోట్ల ప్రత్యేక గ్రాంటు మంజూరు చేయాలి

**మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**

నేరేడుచర్ల, మే 26, ప్రభాతవార్త :

ప్రభుత్వము ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ కోసం 5000 కోట్ల ప్రత్యేక గ్రాంటు మంజూరు చేయాలని పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు, ఆయన సోమవారం సాయంత్రం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం చేపట్టిన పౌరస్ స్పందన ప్రచార జాత నేరేడుచర్లకు చేరిన సందర్భంగా మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రవేశపెట్టే బడ్జెట్ లో విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ 10 శాతం నిధులు కేటాయించాలని, తెలంగాణ మధ్యలో మార్పులు రావాలని, ధనవంతుడు నిరుపేద పిల్లలందరూ ఒకే బడిలో, కళాశాలలో, యూనివర్సిటీలో చదువుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ పౌర సదన వేదిక పని చేస్తుందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలు చేస్తున్న ప్రచారలతో విద్యార్థులు తల్లిదండ్రులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని తెలిపారు. మధ్య తరగతి కుటుంబాలు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించలేక ప్రైవేటు పాఠశాలలో



చేర్పించి అప్పులు పాలవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి చైర్మన్ గా మరో ముగ్గురు సభ్యులను నియమిస్తూ తెలంగాణ విద్య కమీషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఆ కమీషన్ 2023 ఫిబ్రవరి 2025లో పాఠశాలలో తీసుకురావాల్సిన మార్పులు గురించి 21 పేజీల రిపోర్టును ప్రభుత్వానికి అందజేసిందన్నారు. కాని ఇంత వరకు ఆ నిబంధనలు అమలు కాలేదన్నారు. బడి ఈడు పిల్లల సంఖ్య ఆధారంగా గ్రామీణ ప్రాంతంలో పాఠశాలన్ని రీ ఆర్గనైజింగ్ చేయాలని, విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. పట్టణాలు వేగంగా పెరుగుతున్నందున దానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాల సంఖ్య కూడా పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 6300 పాఠశాలలో కేవలం 20 మంది లోపు విద్యార్థులు ఉన్నారని తెలిపారు. 2004 నుండి ఎయిడెడ్ విద్యాసంస్థలలో ఉపాధ్యాయ నియామకాలపై ప్రభుత్వం నిషేదం విధించటం వలన కొన్ని పాఠశాలలు మూతపడ్డాయి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు ఏర్పాటు చేయాలని, ధార్మిక సంస్థలు ఏర్పాటు చేసిన ఎయిడెడ్ పాఠశాలల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోని ప్రభుత్వ పాఠశాలలుగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని, ఉన్నోడి పిల్లలైనా, లేనోడి పిల్లలైనా ఒకే బడిలో చదువుకునే మార్పు రావాలన్నారు. కార్యక్రమంలో తెలగాణ పౌర స్పంధన వేదిక జిల్లా, నియోజకవర్గ అధ్యక్షులు దనమూర్తి, గూండాబిక్షపతి, పారేపల్లి సత్యనారాయణ రావు, నాయకులు సుంకరి క్రాంతికుమార్, అనీల్ కుమార్, మంగ, సాంబయ్య, మఠ్రి నాగేశ్వరరావు, జిలకర రామస్వామి, అక్కయ్యబాబు, శ్రీనయ్య, చల్లా వెంకటేశ్వరరావు,రవీందర్ రెడ్డి నర్సింహారావు, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలో పేతం చేయాలి

హుజూర్ నగర్ టౌన్, ,ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మౌలిక సమస్య లను పరిష్కరించి వాటిని బలోపేతం చేయాలని పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరుతూ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ప్రచార జాత కార్యక్రమం సోమవారం హుజూర్ నగర్ పట్టణానికి విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాబోధన విషయంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. బడి ఈడు పిల్లల సంఖ్య ఆధారంగా ప్రభుత్వ పాఠ శాలలో పెంచాలని కోరారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం ఉచిత బస్సు సౌకర్యం వారికి కల్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోనే ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించాలని కోరారు. విద్యార్థుల సంఖ్యకు ఆధారంగా ఉపాధ్యాయులు ఉండాలని, ప్రతి పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యకు 10 శాతం నిధులు



కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల ల ను బలోపేతం చేసే విషయంలో మేధావులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో పౌర స్పంద న వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షు లు కే ఏ మంగా, నాగమణి, ఆర్ ధన మూర్తి, వెంకట్ రెడ్డి, పల్లే వెంకటరెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి




కోదాడ, మే 26, ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోదాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్,బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు లామ్ దేవరాజ్ లు అన్నారు. స్థానిక సీసీ రెడ్డి పాఠశాలలో కోదాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగాల్లో క్రీడ కోటాలో అవకాశాలు పొందవచ్చున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన పోటీలలో ప్రథమ స్థానంలో నల్గొండ జట్టు, ద్వితీయ స్థానంలో కోదాడ జట్టు, తృతీయ స్థానంలో హుజూర్నగర్ జట్టులు నిలిచాయి. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు మేమెంటోలతోపాటు మెడల్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో దాత కందుల చంద్రశేఖర్, ఫాదర్ తుమ్మ జోసెఫ్ రెడ్డి, బొలిశెట్టి రాము, ఎబినేజర్, వినయ్ భాస్కర్, హేమంత్ సాయి, అర్జున్, గోపి, రామన్న, బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## అమృత్ 2.0 పథకంలో మూడు వాటర్ ట్యాంక్ ల నిర్మాణం

**11 కోట్లతో 12 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకులు నిర్మాణం**

నేరేడుచర్ల మే 26 ప్రభాత వార్త:





నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథకం ద్వారా మూడు వాటర్ ట్యాంకుల నిర్మాణాలను చేపట్టారు, కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి 11 కోట్ల రూపాయలు మంజూరు కాగా 12 లక్షల లీటర్ల సామర్థం కలిగిన మూడు వాటర్ ట్యాంకుల నిర్మాణానికి గత సంవత్సరం నవంబర్ నెలలో శంకుస్థాపన చేయగా నిర్మాణపు పనులు చేపట్టారు, స్థానిక టౌన్ హాల్ సమీపంలోని వెంచర్ లో 3 లక్షల లీటర్లు, పద్మావతి నగర్ లో 6 లక్షల లీటర్లు, ఎస్ కె ఎస్ ఫంక్షన్ హాల్ సమీపంలోని వెంచర్ లో 3 లక్షల లీటర్ల నీటి సామర్థం కలిగిన వాటర్ ట్యాంకుల నిర్మాణపు పనులు కొనసాగుతున్నాయి, టౌన్ హాల్ సమీపంలోని నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు పిల్లర్లు పూర్తయ్యాయి, పద్మావతి నగర్ లో ప్రస్తుతం నిర్మాణానికి కావలసిన పునాదులు తీసి బేస్మెంట్ పనులు చేస్తున్నారు, ఈ ప్రాంతంలో భూమి మెత్తగా ఉన్నందున గుత్తేదారు నీటిని పూర్తిస్థాయిలో తొలగించకుండా బురదమయంగా ఉన్న భూమిలో బేస్మెంట్ నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తున్నారని పునాది నిర్మాణం పటిష్టంగా లేకపోతే అతిపెద్ద ట్యాంకు నిర్మాణం వలన ఇబ్బందులు కలిగే పరిస్థితి ఏర్పడుతుందని నాణ్య త ప్రమాణాలు పాటించే విధంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు, ఈ విషయమై మున్సిపల్ ఏఈ స్వాతిని సంప్రదించగా వాటర్ ట్యాంకుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారని, ప్రస్తుతం జరుగుతున్న పనులు నిర్మాణానికి అనుకూలంగా నిర్మిస్తున్నారని, ఎప్పటికప్పుడు పనులపై పర్యవేక్షిస్తున్నామన్నారు

## అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

చిట్యాల, మే 26, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి నుండి హైదరాబాద్ కబేలకు అక్రమంగా తరలిస్తున్న 42 గోవులను సోమవారం సాయంత్రం పట్టణ శివారులో పట్టుకున్నారు. బజరంగ్దళ్ కార్యకర్తలు అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించగా గోవులను తరలిస్తున్న లారీని అదుపులోకి తీసుకున్నారు.

## ఘనంగా సావిత్రి బంగారు మైసమ్మ తల్లి జాతర

త్రిపురారం,(ప్రభాతవార్త):

మండలంలోని లోక్యతండ గ్రామపంచాయతీలో భక్తుల కొంగుబంగారమై కోరిన కోరికలు తీర్చే శ్రీశ్రీశ్రీ సావిత్రి బంగారు మైసమ్మ తల్లి జాతర మహోత్సవాలు గత రెండు రోజులుగా అంగరంగ వైభవంగా, కన్నుల పండగగా సంప్రదాయ బద్దంగా ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. సోమవారం జాతర ముగింపు వేడుకల్లో భాగంగా అమ్మవారి కి ముక్కులు తీర్చేందుకు భక్తులు పోటెత్తారు. ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవమైన మూడవ బంగారు మైసమ్మగా భక్తుల పూజలు అందుకుంటున్న బంగారు మైసమ్మ తల్లి జాతర సందర్భంగా ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి జాతరకు ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా భక్తులు ఏటిపోతులతో తమ మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా దామచర్ల మిర్యాలగూడ త్రిపురారం మండలాల్లోని పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తుల రాకతో పాటు బంధుమిత్రుల రాకతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూర్ జ యవీర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ ధర్మకర్త ధనావత్ జాను నాయక్, పూజారి దాసు నాయక్, నాయక్ హనుమంతు నాయక్ తదితరులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పూలమాలలు



శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయనకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట మండల, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ము డి మాళ్ల బుచ్చిరెడ్డి, ధనావత్ భాస్కర్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్ల చంద్రారెడ్డి, అంజి నాయక్, శీను నాయక్ తదితరులున్నారు. రాంచందర్ నాయక్ ప్రత్యేక పూజలు..... మండలంలోని లోక్యాతండాలు రెండేళ్లకోసారి నిర్వహించే శ్రీశ్రీశ్రీ సావిత్రి బంగారు మైసమ్మ తల్లి జాతరలో భాగంగా సోమవారం ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ధనావత్ ధన్ను నాయక్, హనుమంత్ నాయక్, యువ నాయకులు ధనావత్ కాంతారావు, భ గ్గ నాయక్, బాలు నాయక్ తదితరులున్నారు.




## పాత్రికేయుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తా

### -నియోజకవర్గ అధ్యక్షులు జంగా లక్ష్మణ్‌యాదవ్

మిర్యాలగూడ, మే 26 (ప్రభాతవార్త

పాత్రికేయుల హెల్త్‌కార్డులు, ఇంటి స్థలాలు తదితర సమస్యల పరిష్కారం కొరకు అందరిసహకారంతో కృషి చేస్తానని టియూ డబ్ల్యూజే(హెచ్-143) మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు జంగా లక్ష్మణ్‌యాదవ్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలోసంఘం జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్‌గౌడ్, ప్రధానకార్యదర్శి శేషరాజుపల్లివీరస్వామిల అధ్వర్యంలో సంఘం మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుక న్నారు. అనంతరం లక్ష్మణ్‌యాదవ్ మాట్లాడుతూ పాత్రికేయుల ఉద్యోగ భద్రతతో పాటు, అక్రిడేషన్ల మంజూరి, ఇండ్ల స్థలాలతో పాటుఅర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులుగా వల్లాల వేణు(ఈటివిభారత్) ప్రధానకార్యదర్శిగా కోయా సునీల్(అర్‌టివి), ఉపాధ్యక్షులుగా దైద రవీ ందర్(సూర్యదిశ), కుంచం వెంకట్(టీన్యూస్), ఎం.రామానుజాచారి(నమ స్తేతెలంగాణ), సహాయ కార్యదర్శులుగామండ లక్ష్మణ్, కాట్రాజ్ అశోక్(స్వతంత్రటీవి), దైద వెంకటేశ్వర్లు(ప్రజాలహరి), బొంగర్ల సైదులు(మనసాక్షి), కోశాధికారిగాఎం.రామకృష్ణ(వి-6న్యూస్), కార్యవర్గ సభ్యులుగా కొలిపాక నాగేందర్(దిశ), పుట్టల నగేష్, జేరిపోతుల ప్రసాద్, చిట్యాల సురేందర్, ములుకూరి వినయ్, దైద నాగరాజు, శీలం వినయ్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. పట్టణ, మండల నూతన కమిటీ ఎన్నిక..టియూడబ్ల్యూజే(హెచ్-143) పట్టణ మండల నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగాఎంఎన్‌రెడ్డి(సీనియర్ పాత్రికేయులు), అధ్యక్షులుగా ధనావత్ రమేష్‌నాయక్(స్టూడియో-ఎన్), ప్రధానకార్యదర్శిగా నడ్డి శివకృష్ణయాదవ్(విత్రిన్యూస్), ఉపాధ్యక్షులుగా ఎస్‌డి రోషన్(అర్బాన్‌న్యూస్), సహాయకార్యదర్శులుగా వరకాల సురేష్, ఇండ్ల గణేష్(ల ోకల్‌కేబుల్),కోశాధికారిగా కడియం కరుణాకర్, కార్యవర్గ సభ్యులుగా తిరందాస్ విష్ణు, పగడాల నగేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుతెలిపారు

## దేశానికి అన్నం పెట్టే రైతులకు పూర్వ విద్యార్థుల ఘన సత్కారం

వేములపల్లి,మే 26 (ప్రభాతవార్త



మండలం సల్కనూర్ శ్రీ రోడ్ వద్ద ఒక వినూత్నమైన, హృద్యమైన సంఘటనకు వేదికైంది మహర్షి విద్యా మందిర్. 1998 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఏకతాటిపైకి వచ్చి, తమ విద్యార్థి దశకు తిరిగిపోయారు. కానీ ఈసారి గురువులకే కాదు, దేశానికి జీవనాధారం అయిన అన్నదాతలకు కూడా గౌరవం తెలిపే విధంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు.ఇప్పటివరకు పూర్వ విద్యార్థుల సమ్మేళనాల్లో సాధారణంగా ఉపాధ్యాయులను లేదా ఉన్నత పదవుల్లో ఉన్న పూర్వ విద్యార్థులను సత్కరించే పరిణామం ఉండేది. కానీ ఈ బృందం, వ్యవసాయాన్ని అభ్యాసంగా తీసుకుని, గ్రామీణ భారత నిర్మాణానికి శ్రమిస్తున్న సహ పాఠశాల మిత్రులను సత్కరించి, గ్రామ సమాజంలో స్ఫూర్తిదాయక మార్గాన్ని చూపింది.ఈ కార్యక్రమంలో రైతులుగా మారిన పూర్వ విద్యార్థులను వారి గురువులతో కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఇది ప్రేక్షకుల్ని గాఢంగా ప్రభావితం చేసి, విద్యార్థులు ఎలా సామాజిక బాధ్యతను తీసుకోవాలో చూపించడంతో పాటు, రైతు పట్ల సమాజం ఎలా గౌరవం చూపించాలో తెలియజేసింది.ఈ సందర్భాన్ని స్మరించుకుంటూ, పూర్వ విద్యార్థులు తమ బాల్య స్మృతులను పంచుకున్నారు. కార్యక్రమంలో పేరెల్లి నాగేష్, అనంతుల దిలీప్, గాజుల నాగరాజు, గుత్తా చరణ్ రెడ్డి, మద్దిరాల మహేశ్వర్ రెడ్డి, పేరెల్లి వినయ్, ముకిరాల శ్రీను,నర్సింగ్ సైదులు, గాజుల విజయ్, నిరంజన్ రెడ్డి, ముదిరెడ్డి రాము, చాడ నాగలక్ష్మి మ్మర శిరీష ,ధనలక్ష్మి మ్మ, అనంతుల రజిత, తుపాకుల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశం కేవలం పూర్వ విద్యార్థుల కలయిక మాత్రమే కాదు !! అది ఒక మార్గదర్శక సంఘటనగా నిలిచింది. రైతును గౌరవించాలనే సందేశాన్ని సమాజానికి పంపిన ఈ 1998 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిజంగా అభినందనీయులు.

## ఉపాధిహామీ కూలీలకు దినసరి కూలీ 500 రూపాయలు అందివ్వాలి

వేములపల్లి,మే 26 (ప్రభాత వా

ఉపాధి హామీ కూలీలకు దినసరి వేతనం 500 రూపాయలు అందివ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా ఉపాధి హామీ పథకం అమలైంది అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో అర్హులైన వారందరికీ ఉపాధి హామీ కార్డులు అందజేయాలని ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక కోటి 19 లక్షల మంది జాబ్ కార్డులకు దరఖాస్తు చేసుకోగా 50 లక్షల మందికి మాత్రమే జాబ్ కార్డులు అందించినట్లు తెలిపారు. కేంద్ర నుండి ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఆధార్ లింకు చేయడం వల్ల 23 కోట్ల జాబు కార్డులు ఉండగా 10 కోట్ల జాబ్ కార్డులు



గల్లంతయ్యాయన్నారు. ఉపాది హామీ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, వ్యవసాయ పనులను చేపట్టాలని అన్నారు. పని ప్రదేశంలో కూలీలకు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, మెడికల్ కిట్టును అందుబాటులో ఉంచాలన్నారు. పనిచేసిన కూలీలకు వేతనాలు అందించడంలో జాప్యం జరుగుతుందన్నారు. పనిచేసిన వారికి వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి, మల్లు గౌతమ్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, మాజీ వైఎస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన, ఒడ్డగాని సైదులు గౌడ్ పాల్గొన్నారు.

## పాలిసెట్ ఫలితాలలో "ఆల్ఫా"కు రాష్ట్ర ర్యాంక్.

త్రిపురారం, (ప్రభాతవార్త):

రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల విడుదల చేసిన పాలిసెట్ 20 24 2025 ఫలితాల్లో మండలంలోని "ఆల్ఫా" (ఆంగ్ల మాధ్యమం) ఉన్నత పాఠశాలకు చెందిన ఛా దోజు గ్యూన్సీ రాష్ట్ర స్థాయిలో 935 ర్యాంకు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపా ల్ ఎంఎ నలీం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పెద్దదే వులపల్లి గ్రామానికి చెందిన గ్యూన్సీ పదవ తరగతి ఫలితాల్లో 552/600 మార్కులు సాధించి తమ ప్రతిభను నిరూ పించుకున్నారన్నారు. అదేవిధంగా పాలిటెక్నిక్ ప్రవేశాల కొరకు నిర్వహించిన పాలిసెట్ ఎం బైపీసీ విభాగంలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన పట్ల పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ర్యాంకర్ గ్యూన్సీ మాట్లాడుతూ ఆల్ఫా పాఠశాల యాజమాన్యం అందించిన అందించిన ప్రోత్సాహం, ప్రత్యేక తర్ఫీదు వల్ల అవసరమైన శిక్షణ మెలకువలు నేర్చుకొని పట్టుదలతో ర్యాంకు సాధించానని అందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆమెను పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.



## డీఎస్పీ కూతుర్నని అమాయకులకు వల

### హాస్టల్స్ లో ఉంటూ ... సెల్ ఫోన్స్ చోరీ తాజాగా

### యువకునికి బెదిరింపులు యువతి అరెస్ట్...రిమాండ్

మిర్యాలగూడ. మే 26 (ప్రభాతవార్త

తాను డీఎస్పీ కుమార్తెనని ..యువకులను పరిచయం చేసుకొని ఆపై యువకులను బెదిరిస్తూ మరోవైపు హాస్టల్స్ లో ఉంటూ సెల్ ఫోన్లు చోరీ చేస్తున్న ఓ యువతిని మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వన్ టౌన్ సీఐ మోతీరాం వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం లావుడి తండాకు చెందిన లావుడి సరిత అలియాస్ ప్రత్యూష పై నార్కెట్ పల్లి, నల్గొండ, ఉప్పల్, చైతన్యపురి, ఎస్ ఆర్ నగర్, మలక్ పేట పోలీస్ స్టేషన్ల పరిధిలో చీటింగ్ కేసులు నమోదయాయని చెప్పారు. తాను ఐఎఎస్ నని అదే విధంగా డిఎస్పి కూతురు పేరిట పరిచయం చేసుకొని .. కొంతకాలమయ్యాక ఆ యువకులను బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నన్నట్లు ప్రాథమికంగా విచారణలో గుర్తించినట్లు తెలిపారు. ఈ క్రమంలో అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు చెప్పారు.



# అవినీతి సొసైటీ చైర్మన్ ని తొలగించాలి

- చైర్మన్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి
- సొసైటీ కార్యాలయం ముందు రైతుల ధర్నా

*గరిడేపల్లి, మే 26, ప్రభాతవార్త :*

మండలం లోని రాయినిగూడెం చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ సోమవారం సంఘం పరిధిలోని రైతులు అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ చేస్తున్న అవినీతిని ప్రశ్నిస్తూ కితవారిగూడెంలోని సంఘం కార్యాలయం ఎదుట రైతులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో అభివృద్ధి లో రాయగూడెం సంఘం రెండవ స్థానంలో ఉందని అలాంటి లాభాల్లో ఉన్న సంఘాన్ని చైర్మన్ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలతో నేడు నష్టాలపాలైందని వారు ఆరోపించారు. రాయిని గూడెం సొసైటీ ఉప విభాగమైన వెలిదండ సొసైటీలో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి 6లక్షల 65వేల రూపాయలు డ్రా చేశారని అఖిలపక్ష ఆధ్వర్యంలో రైతులు ఆరోపించారు. కేవలం 70000తో ప్రహరీగోడ నిర్మాణం చేపట్టి చేతులు దులిపేసుకున్నారని మిగిలిన పాత గోడకి రంగులు వేసి వాటికి కూడా బిల్లులు డ్రా చేశారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్న చైర్మన్ ని వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై సంఘం సీఈవో కనకయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించాలని చైర్మన్ పై విచారణ పూర్తి చేసి పై అధికారులకు నివేదిక సమర్పించడం జరిగింది అని తెలిపారు. రైతులు ధర్నా చేసిన విషయాన్ని పై అధికారుల దృష్టి తీసుకుపోతున్న ఆయన హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్



కార్యదర్శి పోటు లక్ష్మయ్య, వివిధ పార్టీల నాయకులు, రైతులు, పెండం వీరస్వామి, మేకల కనకారావు, బాలకృష్ణ, రాపోలు నవీన్, కామల్ల నవీన్, గడ్డం అనిల్, మా శెట్టి అంజయ్య, బాదే నరసయ్య, గుంటి వెంకటేశ్వర్లు, గండు మల్లయ్య, కామల్ల ఆంథోని, ప్రసాద్, అంజయ్య, రవి, సోమయ్య, జానయ్య, రాజాలు, శ్రీను, ప్రసాద్, బిక్షం, బాలరాజు, వీరాంజనేయులు, రవి, రాంబాబు,శ్రీను,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతాన్ని పెంచాలి

*నేరేడుచర్ల మే 26 ప్రభాతవార్త:*

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మెరుగైన బోధన అందిస్తూ, ఉచితంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని నేరేడుచర్ల ,పెంచికల్ ది న్నజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎల్ శ్రీనివాసులు కోరారు, సోమవారం నేరేడుచర్ల, పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమభావన సంఘాల ప్రతినిధులు,అంగన్వాడి టీచర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అర్హత అంకితభావం కలిగిన



ఉపాధ్యాయులు నాణ్యమైనవిద్యఅందిస్తున్నారని, డిజిటల్ తరగతుల బోధన క్రమశిక్షణ విలువలతో కూడినవిద్య విద్యార్థులకు బోధిస్తున్నామని, కంప్యూటర్ విద్య కూడా ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభమవుతుందని అన్ని సదుపాయాలు ఉచితంగా అందుతాయని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన అన్నికార్యక్రమాలు ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగ అందిస్తున్నామని పదవతరగతి ఫలితాల్లో నురు శాతం ఉత్తీర్ణతతోపాటు ఉత్తమఫలితాలు సాధిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఏ ఏ పి సి చైర్మన్ ఇంజమూరి శ్రావణి, ఉపాధ్యాయులు గోపయ్య, సైదులు, లింగయ్య ,అలివేలు, ఎల్లమ్మ ,నాగజ్యోతి, ఎం యాదగిరి, ఎం బాలు, షేక్ లాల్ సాహెబ్ , సరస్వతి ,వెంకటేశ్వరరావు ,ఉపేందర్, సంజన ,సిఆర్పిలు శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, అంగన్వాడి టీచర్లు ఇంజమూరి ఉపేంద్ర, జయమ్మ సమభావన సంఘాల సభ్యులు కాలం నాగమణి ,ఇంజమూరి రోజా, టి నాగలక్ష్మి, వై కళ్యాణి , పట్టణ ఆర్పీ ఇంజమూరి సరిత నాగమణి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వెంకటరెడ్డి పార్టీకి చేసిన సేవలు గొప్పవి

*హుజుర్‌నగర్ టౌన్, మే26,ప్రభాతవార్త:*

హుజుర్‌నగర్ ప్రాంతంలో సిపిఎం పార్టీ అభివృద్ధి పోరాటాలలో దివంగత కామ్రేడ్ పులిచింతల వెంకటరెడ్డి సేవలు మరువలేనివి గొప్పవని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం సిపిఎం పట్టణ కార్యాలయంలో దివంగత కామ్రేడ్ పులిచింతల వెంకట్‌రెడ్డి రెండవ వర్ధంతి ని పురస్కరించుకొని పార్టీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తరపున కార్మిక కర్షక పేదవర్గా ల హక్కుల కోసం జరిగిన పోరాటంలో వెంకటరెడ్డి రాజీలేని పోరాటాలు చేశారని కొని యాడారు. పాత గ్రామ పంచాయతీ సభ్యుడిగా, ఎంపీటీసీగా పనిచేసి ఆయా వాంశ్డ లలో అభివృద్ధి కార్యక్రమాల్లో పేదలకు అవకాశం కల్పించే విధంగా కృషి చేశారన్నారు. ఆయన రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యుడిగా రైతాంగ సమస్యల పై, సాగర్ ఎడమ కాలువ నీటి విడుదల విషయంపై చైతన్య పరమైన ఉద్య మాలు చేశారన్నారు. పులిచింతల వెంకట రెడ్డి నాయకుల స్ఫూర్తితో సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు ముందుకు సాగాలని కోరారు. ఈ సిపిఎం నాయకులు దుగ్గి. బ్రహ్మం, వట్టెపు



సైదులు, పోషనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, పులిచింతల లక్ష్మమ్మ, పులిచింతల నరేందర్ రెడ్డి, రేపాకుల మురళి, పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, తురక వీరయ్య చిన్నం వీరమల్లు, పిట్టల నాగేశ్వరరావు, గణపవరపు శ్రీను, శంబయ్య, పాశం వీరబాబు, మీసాల వీరబాబు, ఇందిరాల నరసయ్య, శ్రీను, ముసిన శంబయ్య, పంగ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# గౌడకుల కుటుంబాలకు సంఘం నాయకుల పరామర్శ

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త :*

గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం జిల్లా, నియోజకవర్గం కమిటీ ల ఆధ్వర్యం లో సోమవారం పట్టణంలో ఇటీవల మరణించిన గౌడ సోదరుల కుటుంబాలను పరామ ర్శించి తమ సంతాపాన్ని తెలిపారు. పట్టణంలో తాటి చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు పడి మరణించిన దివంగత నర్సింగ్ ధనమూర్తి గౌడ్ అలాగే అనారోగ్యంతో మరణించిన యరగాని గురవయ్య గౌడ్ ల కుటుంబాల ను జిల్లా గౌడ ఉద్యోగ సంక్షేమ అధ్యక్షులు బెల్లం కొండ రామ మూర్తి గౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్ అసోసియేట్ అధ్యక్షుడు బెల్లం కొండ రామ చందర్ గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏలుగురి కిరణ్ గౌడ్, గౌరవ అధ్య క్షుడు కాంపాటి రాధక్రిష్ణ గౌడ్‌లు పరామర్శించారు నర్సింగ్ ధనమూర్తి గౌడ్ కుటుంబానికి రూ 20 వేల



రూపా యల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయ కులు బూర సైదయ్య గౌడ్, బెల్లంకొండ శ్రీనివాస్ రావు గౌడ్, తుమ్మల శ్రీనివాస్ గౌడ్, వీరస్వామి గౌడ్, గౌడ సోదరులు పాల్గొన్నారు.

# ఆపరేటర్లకు రెమ్యునరేషన్ చెల్లించాలి

*కొండమల్లేపల్లి,26మే,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే రికార్డులను ఆన్‌లైన్ చేసిన మండల డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అధికారులు వెంటనే రెమ్యునరేషన్ చెల్లించాలని మండల పరిధిలో డేటాఎంట్రీలో పాల్గొన్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు కోరారు.కులగణన సర్వే జరిగి సుమారు 7 నెలలు గడుస్తున్నా తమకు ఇంతవరకు రెమ్యునరేషన్ చెల్లించలేదని డేటాఎంట్రీ ఆపరేటర్లు వాపోతున్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలని కోరారు.




# స్కూల్ యూనిఫామ్‌లు పంపిణీ



*హుజూర్‌నగర్‌రూరల్,మే26,ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం ఏటా ఉచితంగా అందించే యూనిఫాంల ను ఎంపీడీవో లావణ్య స్కూల్ హెడ్మాస్టర్లకి డిస్ట్రిబ్యూషన్ చేసారు. సోమవారం మండల కేంద్రంలోని సంఘమిత్ర కార్యాలయంలో మండలంలోని బూరుగడ్డ, మాచవరం, కరక్కాయలగూడెం, శ్రీనివాసపురం సమభావనసంఘం లోని టైలర్లు కుట్టిన 872 ప్రభుత్వ పాఠశాలల స్కూల్ ఏకరూప దుస్తుల మొదటి పెయిర్ ను అందజేశారు. కార్యక్రమములో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్‌పద్మ, నర్సింహారావు ,వెంకటేశ్వరరావు, కళింగారెడ్డి, గోవిందు ,ధనలక్ష్మి,కొప్పుల రామ్మూర్తి,ఏపిఎం స్వరూపరాణి,సిసి మెంబర్స్ పరిమళ,సిబ్బంది పాల్గొన్నారు.

# పిఎసిఎస్ చైర్మన్ పై విచారించి చర్య తీసుకోవాలి



*హుజూర్ నగర్ టౌన్, మే 26, ప్రభాతవార్త:*

గరిడేపల్లి మండలం రాయినిగూడెం పిఎసిఎస్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ అవినీతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్య తీసుకోవాలని పలు పార్టీల నాయకులు సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు. సొసైటీ నిధులను సహకార శాఖ అధికారుల అనుమతి లేకుండా సొంత అవసరాలకు వాడుకోవడం తోపాటు సొసైటీలో చేసిన నిర్మాణ పనులలో అవినీతికి పాల్పడ్డాడని, ఎరువులను అధిక ధరకు కొని వారి వద్ద నుంచి కమిషన్లు దండుకున్నారని ఆరోపించా రు.వెంటనే చైర్మన్ వచ్చిన ఆరోపణల పై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోటు లక్ష్మయ్య, మేకల కనకారావు, రాపోలు నవీన్, బాలకృష్ణ, కామల్ల నవీన్, పెండెం వీరస్వామి,, మాశెట్టి అంజయ్య, బాదే నరసయ్య, గుంటి వెంకటేశ్వర్లు, మల్లయ్య, కామల్ల ఆంథోని, కామల్ల ప్రసాద్, చింతమల అంజయ్య, కందుల జానయ్య, కారింగుల రవి, కామల్ల బిక్షం, కొమ్ము బాలరాజు, అలవాల శ్రీను, కొమ్ము బాలరాజు, వీరాంజ నేయులు, రేగేటి శ్రీను, గండు రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోవిందరావుకు ఘన సన్మానం

*హుజూర్ నగర్ టౌన్, మే 26, ప్రభాతవార్త:*

హుజూర్నగర్ పట్టణ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొడ్డు గోవిందరావు ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని బీసీ భవన్‌లో బీసీ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. గోవిందరావు బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుగా పనిచేస్తూ సమర్థవంతమైన నాయకుడు గుర్తింపు పొందార న్నారు. గోవిందరావు భవిష్య త్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్ష ను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజక వర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస రావు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహచారి, కర్నే కృష్ణ, 14 వ వార్డు ఇంచార్జ్ బండి నాగేశ్వర రావు,, శెట్టి శ్రీనివాస్, కొత్తూరి బ్రహ్మచారి, మధు, కీత సుధాకర్, చిలక రాజు సైదులు , జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అడుగున కష్టాలతో నిండా మునుగుతున్న రైతులు

*రాజాపేట, మే 26 ప్రభాతవార్త*

రాజపేట మండలంలోని రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాజా మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాజపేట మండలం జలసాధన సమితి జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ లు ఆరోపించారు. సోమవారం రాజాపేట లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగు జలాలు అందిస్తామని, గొలుసు కట్టు చెరువులను నీటితో నింపుతామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు



కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రైతుబంధు సరిగా అమలు కాక అప్పులతో ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు విక్రయించే సందర్భంలో కొనసాగుతున్న అలసత్వంతో ఐకెపి కేంద్రాలలోని ధాన్యం సరిగ్గా కొనుగోలు జరగడంలేదని ఆరోపించారు. రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం స్పందించాలని జస్వంత్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, జల సాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, రామచంద్రారెడ్డి, గుంటి రాజయ్య, కుమ్మరి పుల్లయ్య, బాల్దే సిద్దులు,బొడ్డు భూపాల్, మాడోత్ లక్ష్మణ్, గజ్జల రాజు, యాదగిరి తదితరులు ఉన్నారు.

## వైభవోపేతంగా బీరప్ప పండుగ వేడుకలు



*రాజాపేట మే 26 ప్రభాతవార్త*

ర్తాజపేట మండలం చల్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న బీరప్ప,అక్క మహంకాళి, చౌడాలమ్మ కళ్యాణ మహోత్సవం సోమవారం వైభవోపేతంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, కురుమ సంఘం రాజపేట మండల అధ్యక్షుడు వస్పరి సుధాకర్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కవిడే మహేందర్, సీనియర్ జర్నలిస్టు మీస వెంకటేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లూరు కురుమ సంఘం నాయకులు చెట్కూరి కుమార్,మీస బాల మల్లయ్య, బింగి కర్ణాకర్, దిడ్డిగా రమేష్,కురుమ కుల పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీజేఎఫ్ రజతోత్సవ సభ జయప్రదం చేయాలి.



*ఆలేరు మే 26 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర సాధనలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవాలను జయప్రదం చేయాలని టీజేఎఫ్ ( హెచ్ 143 ) జిల్లా అధ్యక్షులు జుకంటి అనిల్ పిలుపునిచ్చారు. సోమవారం ఆలేరు పట్టణం రహదారి బంగ్లాలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మే 31వ తేదీన 25 వసంతాలకు అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబురాలకు జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ ఫోరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు వరకు అన్ని వర్గాల ప్రజలను, ఉద్యమ సంఘాలను, సంఘటితం చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధానకార్యదర్శి దుడుక రామకృష్ణ, రాష్ట్ర నాయకులు కేతావత్ తిరుపతి నాయక్, బూడిద శ్రీహరి, ఆలేరు మండల గౌరవ అధ్యక్షులు జూల శ్రీధర్. ఆలేరు మండల అధ్యక్షుడు గుండు మహేందర్.ఆలేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్. అరె భానుప్రసాద్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి దడిగే రమేష్. మల్లిగారి శ్రీనివాస్ సీస సాయిరాం, చెన్రాజు శేఖర్,కడిగాళ్ల సిద్దులు, ఎలమినేటి నగేష్, గాడిపల్లి ఉదయ్ కుమార్, దూడల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య నిధులు ఏమయ్యాయో.



*.!ఆలేరు మే 26 ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన ప్రజా వైద్యం కోసం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అట్టినిధులు వినియోగంలోకి రావడం లేదని, ఆయుష్మాన్ ఆరోగ్య నిధులు స్వాహా చేస్తున్నారని ప్రజలు బలంగా ఆరోపిస్తున్నారు. ఆలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలకు (పల్లె దవాఖానలు)లకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కింద మంజూరైన రూ..80 వేల నిధులను రోగుల సౌకర్యార్థం ఉపయోగించాలి. కానీ ఇట్టి నిధులతో తూతూ మంత్రంగా ఒక చైర్, టేబులు, 30 రికార్డులను మాత్రమే ఇచ్చి మిగతా నిధులను ఎటుపాయే? ఏమాయే అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇట్టి నిధులను రోగుల సౌకర్యార్థం ఎండా కాలంలో తాగునీరు, నెట్, చైర్లు, బీరువా, రాక్స్, స్టేషనరీ, కార్టెన్స్, ఐఈసి మెటీ రియల్ తదితర వగైరా సౌకర్యాలను ఏర్పచాలి. కాని ఏ సబ్ సెంటర్లో చూసిన ఆయుష్మాన్ భారత్ కు సంబంధించిన నిధులను ఖర్చుపెట్టినటువంటి దాఖలాలు కనిపించడం లేదని, ఇట్టి నిధులు గత ఆరునెలల క్రితం మంజూరు అయినట్లు సమాచారం. ఆయుష్మాన్ ఆరోగ్య నిధులను సంబంధిత పల్లె దవాఖాన బాధ్యులు రోగుల సౌకర్యార్థం ఖర్చు పె ట్టీ వివరాలను జిల్లా అధికారులకు పంపవలసిన దానికి వ్యతిరేకంగా అన్ని పైస్థాయి అధికారులు నడిపించినట్లు సమాచారం. ఈవిషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి సమగ్ర విచారణ జరిపి రోగుల సౌకర్యార్థం వచ్చిన నిధులను ఖర్చు చేయాలని మండల ప్రజా ప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు....

## ఎల్ ఓ సి అందజేత



*తుర్కపల్లి ,మే 26 ప్రభాతవార్త*

త్తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన పనగట్ల వెంకటేశంకు నీమ్స్ హాస్పిటల్ లో బ్రెయిన్ సర్జరీ అవసరం కోసం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి ని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పనగట్ల సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకరి సెట్టయ్య, పలుగుల శ్రీనివాస్, ఒగ్గు కృష్ణ, గడ్డమీది నిఖిల్, శివ, ఇంద్ర పాల బాలకృష్ణ, యాట పెంటయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## నేరడలో బడిబాట ర్యాలీ

చిట్యాల రూరల్, ప్రభాతవార్త నేరడ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను, మౌలిక



వసతులను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరావు, ముశం శ్రీనివాస్, ఆంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



## తాటి చెట్టు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి



*ఆలేరు మే 26 ప్రభాతవార్త*

ఆ్తలేరు మండలం కొలనుపాక గ్రామంలో సర్వే నెంబర్ 17 33 లో అక్రమంగా తాటి చెట్టు నరికిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం కొలనుపాక అధ్యక్షుడు మాసాపేట రాజు గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆలేరు అబ్కారీ ఎస్సై నిరోషాకు గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం రాజు గౌడ్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల కులాలలో గౌడ కులస్తుల వృత్తి అత్యంత ప్రమాదకరమైందన్నారు. గౌడవృత్తి సంబంధమైన తాటి చెట్లను అభివృద్ధి పేరుతో రోడ్డు వెడల్పు, చెరువు కట్టల మరమ్మత్తుతో విచ్చలవిడిగా నరికి వేస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా తాటి చెట్లను నరికి వేస్తున్న వారిపై వెంటనే ఆప్కారి శాఖ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దూడల రమేష్, నమిలే రాజయ్య, భీమగొని సారయ్య, గడ్డం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువ నిర్మాణం పనులు పూర్తి

*రాజాపేట మే 26 ప్రభాతవా ర్త*



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలోని మృతి కాల్వ పనులను మండల ప్రత్యేక అధికారి శాంత నిర్మల స్వయంగా దగ్గరుండి చేపట్టారు. ఈనెల 25వ తేదీన వార్త దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు చెప్పారు. మండల ప్రత్యేక అధికారి శాంతి నిర్మల, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగవేణి బృందం కాల్వపల్లి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పర్యవేక్షి ంచినారు. తర్వాత ఇందిరమ్మ పైలట్ గ్రామమైన బూరుగుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయో పర్యవేక్షి ంచినారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై తగిన సలహాలు సూచనలు అందజేశారు.

## రఘునాథపురంలో బడిబాట

*రాజాపేట, మే 26 ప్రభాతవార్త*



రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి చందా రమేష్, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే. మనోజ్ కుమార్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కలకుంట్ల కవితలు సమక్షంలో బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదు కోసం పర్యటిస్తున్న సమయంలో గ్రామస్తుల నుంచి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విశేషమైన స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా నాణ్యమైన విద్యను మన ప్రభుత్వ పాఠశాలలోనే అందించడానికి కృషి చేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి కష్టాన్ని, డబ్బును వృథా చేసుకోవద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్, మనోజ్ కుమార్ సోమ సత్తిరెడ్డి , ఏపీసి చైర్పర్సన్ కలకుంట్ల కవిత ,ఉపాధ్యాయులు ఎలగందుల వెంకటేష్,జూకంటి కరుణాకర్, చిక్క ఉదయ్ కుమార్ ,చింతకింది శ్రీనివాస్, ఇండ్ల రామచందర్ , అంగన్వాడి టీచర్లు రజిత, సుజాత ,మహాలక్ష్మి మ్మ, జీవనజ్యోతి పాల్గొన్నారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

## ప్రజావాణిలో 79 దరఖాస్తులుకలెక్టర్

*పభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

తెలంగాణ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు శాఖల వారీగా ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన సమాధానం తెలపాలని ఆదేశించారు.రాజీవ్ యువ వికాసం సూచనలు అనుసరించి జిల్లా స్థాయి కమిటీ సమావేశాలని అధికారులు నిర్వహించాలని సూచించారు.మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి రోజు వారీగా, వారం వారీగా, పక్షం రోజుల వారీగా నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకి కలెక్టర్ ఆదేశించారు. వర్షకాలం వస్తున్నందున స్వచ్చదనం పచ్చదనం లో భాగంగా పంచాయతీ అధికారులు అలాగే గ్రామీణ అభివృద్ధి అధికారులు సమన్వయం చేసుకుంటూ వనమహోత్సవంలో మొక్కలు నాటెందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య లకి సంబంధించి 41 ధరఖాస్తులు జిల్లా



సంక్షేమ అధికారికి 5 ధరఖాస్తులు,మున్సిపల్ కమిషనర్లకి 5 దరఖాస్తులు,ఎంపిడిఓ లకి 4 మిగిలిన 24 అర్జీలు వివిధ శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 79 ధరఖాస్తులు వచ్చాయని ఆర్జిలను సంబంధిత అధికారులకి పరిష్కరించుట కొరకు పంపటం జరిగిందని ఈ సందర్బంగా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ వివి అప్పారావు,డి డబ్ల్యూ ఓ నరసింహారావు,సిపిఓ కిషన్, డి ఈ ఓ ఆశోక్,సంక్షేమ అధికారులు శంకర్, దయానంద రాణి,శ్రీనివాస్ నాయక్, జగదీశ్వర్ రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపారీటిడెంట్లు శ్రీనివాసరాజు, శ్రీలత రెడ్డి, వినోద్ కుమార్,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సిపిఐ పట్టణ కార్యదర్శిగా బూర వెంకటేశ్వర్లు

*సూర్యాపేట టౌన్, మే 26, ప్రభాతవార్త:*

సూర్యాపేట పట్టణ సిపిఐ కార్యదర్శిగా పట్టణానికి చెందిన బూర వెంకటేశ్వర్లు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఆదివారం జరిగిన సిపిఐ పట్టణ నాలుగో మహాసభలో తనతో కలిపి 22 మంది కౌన్సిల్, మరియు పట్టణ కార్యవర్గ గా 14 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# లక్ష్యంతో చదివితే అనుకున్నది సాధించవచ్చు

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చు అని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. పదవ తరగతి అనంతరం నిర్వహించే రాష్ట్రస్థాయి పాలిసెట్ నందు రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన నూతనకల్ మండలం, మిర్యాల గ్రామానికి చెందిన విద్యార్థిని శ్రీజ ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోఎస్పీ నరసింహ అభినందించారు. విద్యార్థులు పాఠశాల దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని కష్టపడి చదవాలని అన్నారు. 10వ తరగతి తర్వాత ఎంచుకునే లక్ష ్యం విద్యార్థులను ఉన్నతమైన గమ్యం వైపు నడిపిస్తుంది, ఇష్టమైన రంగంలో రాణించడానికి, మంచి భవిష్యత్తుకు పునాది అవుతుంది అన్నారు. గురువుల సూచనలు పాటిస్తూ, తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలని అన్నారు. వివిధ రంగాల్లో దేశాభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తుల జీవిత విజయాలను స్ఫూర్తి



తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏఆర్అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్, విద్యార్థిని తండ్రి మధుసూధన్ రావు, స్నేహితులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకు చదువుని దూరం చేసే కుట్రలో భాగమే గురుకులాల రద్దు.

*సూర్యాపేట టౌన్, మే 26, ప్రభాతవార్త:*



అణగారిన వర్గాలకు చదువుని దూరం చేసే కుట్రలో భాగమే గురుకులాలను రద్దు చేయడం అని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అ ఖిల్ కుమార్ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా బాల,బాలికల 12 ఇంటర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు మూసివేతను విరమించుకోవాలని శిదీలీగి విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేఖర్ల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ 1985 సంవత్సరం నుండి నేటి వరకు ఇంగ్లీష్ మీడియంలో దళిత విద్యార్థులకు విద్యను బోధిస్తూ ఎన్నో అవకాశాలు అందించడం జరిగిందన్నారు. కానీ నేటి కాంగ్రెస్ హయాంలో 12 సాంఘిక సంక్షేమ బాల, బాలికల గురుకుల కళాశాల ఇంటర్ విద్యను దళిత విద్యార్థులకు దూరం చేయడం దుర్మార్గమన్నారు. ఈ 12 గురుకులాలలో నాలుగు బాలురకు సంబంధించినవి ఎనిమిది బాలికలకు సంబంధించిన గురుకులాలు ఉన్నాయన్నారు.12 గురుకులాలు మూసివేత వలన ఒక్కో గురుకులంలో 160 మంది చొప్పున విద్యార్థులు దాదాపు 2000 మంది విద్యార్థులు విద్యకు దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారులేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు సూరం విజయ్, వినయ్, వివేక్, సన్నీ, సాయి, మాతంగి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాధ్యత వారసులదే

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.నవమాసాలు మోసి జన్మనిచ్చి, పెంచి, విద్యాబుద్దులు నేర్పి, కష్టపడి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను వృద్దాప్యంలో పోషించకుండా వదిలివేయడం చట్టపరంగా నేరం అని ఎస్పీ అన్నారు.



వృద్దాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పోషణ వారసులపై ఉన్నది, బాధ్యతను విస్మరించి ఇబ్బందులకు గురి చేసినట్లు ఫిర్యాదులు వస్తె సీనియర్ సిటిజన్ యాక్ట్, నూతన చట్టాల ప్రకారం చర్యలు తప్పవు అని ఎస్పీ హెచ్చరించారు.

## పసుపు కుంకుమ కింద మా తల్లిదండ్రులు ఇచ్చిన భూమి ని తమకు దక్కేలా న్యాయం చేయాలి

*సూర్యాపేట టౌన్, మే 26, ప్రభాతవార్త:*

పసుపు కుంకుమల కింద మా తల్లిదండ్రులు సురభి బుచ్చయ్య, లచ్చమ్మలు ఇచ్చిన భూమిని తమకు దక్కేలా అధికారులు న్యాయం చేయాలని సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన రాంపల్లి ఉమ అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నా తల్లిదండ్రులు, నా సోదరుడైన సురభి సైదులు, మా 2007 సంవత్సరం వివాహ సమయంలో పసుపు కుంకుమల కింద ఆత్మకూర్ ఎస్ మండలం తుమ్మల పెన్ పహాడ్ గ్రామ రెవిన్యూ శివారు లోని సర్వే నెంబర్ 116/ఆ/2 లో 021గుంటలు, సర్వేనెంబర్ 119/ఇ1 లో ఎకరం ఇరవై రెండు గుంటలు మొత్తం విస్తీర్ణం రెండెకరాల మూడు గుంటల భూమి తమకు రిజిస్ట్రేషన్ చేసి పట్టా పాస్ పుస్తకం మంజూర అయిందని నాటి నుంచి నేటి వరకు అట్టి భూమిని సేద్యం చేసుకుంటూ కబ్జాలో తాము ఉన్నామని తెలిపారు. నా తండ్రి సురభి బుచ్చయ్య (లేటు) మరణించిన కొంతకాలం తర్వాత నా సోదరుడు సురభి సైదులు, వదిన ధనలక్ష్మి ్మ, తమను ఆ భూమి పైకి రానివ్వకుండా పదే పదే ఇబ్బందులు పెడుతూ భూమిని సేద్యం చేయ నీయకుండా భూమి పైకి వస్తే తమ కుటుంబాన్ని చంపుతానని బెదిరిస్తున్నారని వారినుంచి తమకు ప్రాణహాని ఉందని బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమ భూమిని తమకు దక్కేలా అధికారులు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ సోదరి సురభి అంజమ్మ తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు తమకు రిజిస్ట్రేషన్ చేసిందని ఆ ఇల్లును కూడా తమకు దక్కకుండా దౌర్జన్యానికి పాల్పడుతూ బెదిరిస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



# సమాజానికి కమ్యూనిస్టులు అవసరం

**ఎర్రజెండా పార్టీలన్నీ ఏకం కావాలి**

**మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి**

**మావోయిస్టుల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

*చౌటుప్పల్, మే 26 ప్రభాతవార్త*

సమాజానికి కమ్యూనిస్టుల అవసరం ఎంతైనా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. చౌటుప్పల్‌లో సోమవారం సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెలికంటి సత్యంలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మతోన్మాద బిజెపి కమ్యూనిస్టులపై రాక్షస, నిరంకుశ పాలన సాగిస్తుందన్నారు. బిజెపిని ఆగడాలను నిలువరించేందుకు ఎర్రజెండా వామపక్ష పార్టీలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి ప్రజా పోరాటాలను మరింత ఉద్భృతం చేయాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ప్రతి గ్రామంలో.. ప్రతి గూడెంలో వందేళ్ల సిపిఐ చిర్రతను అమరుల త్యాగాలను, పోరాట ఘట్టాలను గుర్తు చేస్తూ అమరుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుంటుని పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆగస్టు 8 నుంచి 11వ తేదీ వరకు మేడ్చల్ జిల్లాలో సిపిఐ రాష్ట్ర మమాసభలు జరుగుతాయని, సెప్టెంబర్ 18 నుంచి 23 వరకు చండీగఢ్‌లో జాతీయ మహాసభలు జరుగుతాయన్నారు. ఆదివాసి ప్రజలను, మావోయిస్టులను చట్ట విరుద్ధంగా హత్యలు చేయడాన్ని తీవ్రంగా కండిస్తున్నామన్నారు. ఈ హత్యలను బిజెపి చేసిన హత్యలేనని, శాంతి చర్చలకు సిద్ధమైన మావో యిస్టులను కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఎన్‌కౌంటర్లు చేయడం అప్రజాస్వామికవన్నారు. వామపక్ష భావ జాలాన్ని, మావో యిస్టులను అంతం చేయడమే లక్ష్యంగా మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, అమీత్‌షా అపరేషన్ కగారు చేపట్టి విచ్చల విడిగా మావోయిస్టులను బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తుందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఆపరేషన్ కగారును నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నందబాల కేశవరావు మృతదేహాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేయాలన్నారు. బిజెపి పార్టీ నాయకులు మావోయిస్టుల మృతదేహాలను చూసి కూడా భయపడుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు కె.శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, కలకొండ సంజీవ, ఉడత రామలింగం, ఎస్.ఎ.రహమాన్, టంగుటూరి రాములు, కొండూరు వెంకటేశం, ప్రజా సంఘాల నాయకులు తదితరులున్నారు.



## కుటుంబ కలహాలతో భార్య, భర్తలు ఆత్మహత్య

**14 రోజుల్లోనే ఇరువురు ఆత్మహత్య**

**అనాథలుగా మారిన ఇద్దరు చిన్నారులు**

*చౌటుప్పల్, మే 26 ప్రభాతవార్త*

భార్య, భర్తల మధ్య వచ్చిన మనస్పర్ధలు రెండు వారాల వ్యవధిలోనే ఇరువురు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. కొయ్యలగూడెంకు చెందిన గోశిక భాస్కర్(40)తో అదే గ్రామానికి చెందిన నవ్యతో గత 12 సం.రాల క్రితం వివాహంజరిగింది. వీరికి ఇద్దరు సంతాపం సుభాష్(8), మహాలక్ష్మి(4)లు కలరు. నాటి నుంచి సజావుగా సాగిన వీరి దాపత్య జీవితం ఇటీవల ఇరువురి మధ్య తీవ్ర మనస్పర్ధలు వచ్చాయి. నవ్య ఈ నెల 14వ తేదీన ఆత్మహత్య చేసుకుంది. నవ్య ఆత్మహత్య చేసుకున్న నాటి నుంచి నవ్య మృతికి భాస్కర్ కారణమంటూ ఆమె బంధువులు ఆరోపిస్తూ పోలీసులకు సైతం ఫిర్యాదు చేశారు. దీంతో మానసికంగా కుండిపోయిన భాస్కర్ సోమవారం తెల్లవారుజామున చేనేత రంగంలో ఉపయోగించే నైట్రేట్‌ను తీసుకుని ఆత్మహత్య సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. తన కొడుకు ఇంకా లేవలేదని మంచం వద్దకు వెళ్లి మృతుని తల్లి సత్తమ్మ నిద్రనుంచి లేపగా అప్పటికే విగట జీవిగా మంచంపై పడి ఉన్నాడు. అనుమానం వచ్చిన తల్లి చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించారు. డ్యూటీ డాక్టర్ పరీక్షించి అప్పటికే మృతి చెందాడని తెలిపారు. భార్య మృతితో తీవ్ర మానసిక ఆందోళనకు గురైన భాస్కర్‌ను నవ్య సోదరుడు రాఘవేంద్ర, మేనమామ శ్రీనాథ్, బాబాయి సత్యనారాయణ, తల్లి భాగ్యమ్మ, మేనమామ సతీష్‌లు నవ్య మృతికి కారణం నువ్వేనంటు తన కుమారుడిని వేధింపులకు గురి చేశారని, వారి వేదింపులు భరించలేక తన కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తల్లి సత్తమ్మ పోలీసులకు చేసిన ఫిర్యాదులో ఆరోపించారు. ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు. కాగా తల్లి, దండ్రులు ఇరువురు 15 రోజుల వ్యవధిలోనే ఆత్మహత్య చేసుకోవడంతో ఇద్దరు చిన్నారులు తండ్రి మృతదేహం వద్ద అన్యం.. పుణ్యం తెలియని చిన్నారులు దీనంగా కూర్చున్న తీరు పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కన్నీళ్ల పర్యంతవ్వడంతో ఒక్క సారిగా ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రభుత్వ భూమి కబ్జా చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

*చింతపల్లి,26మే,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తీదేడు గ్రామంలోని సర్వేనెంబర్ 3 ప్రభుత్వ భూమిని ఆక్రమించినవారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రామస్తులు తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి, తహసీల్దార్ రమాకాంత్‌శర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి సుమారు 20 గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఆరోపించారు. గ్రామానికి సంబందించిన త్రాగు నీటి బోర్‌తోపాటు పైప్‌లైన్ కూడా ఆక్రమించారని అన్నారు. ఇదే భూమినుండి రైతులు వెళ్లేందుకు గతీ పూర్వికులనుండి ఏర్పాటు చేసుకున్న నక్షబాటను కబ్జా చేశారని ఆరోపించారు. గతంలో ప్రభుత్వ అధికారులు, సర్వేయర్ భూమిని సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిఅని, నక్ష బాట ఉందని నివేదికను అందించినప్పటికీ గ్రామానికి చెందిన కొంతమంది రాజకీయన నాయకుల ప్రోద్భలంతో భూమిని ఆక్రమించారని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరారు. నిరసన వ్యక్తం చేసినవారిలో వీరమళ్ల భిక్షపతి, వెంకటయ్య, సత్తయ్య, విరమళ్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, మెండే రాములు, రాము, పరమేష్, సోనగంటి గోవర్ధనచారి, తదితరులు ఉన్నారు.

## అక్రమ కట్టడాలు చేపడితే చర్యలు తప్పవు

*చింతపల్లి,26మే,ప్రభాతవార్త:*



ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ కట్టడాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ రమాకాంత్ శర్మ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని 154 సర్వే నెంబర్‌లో అక్రమంగా చేపడుతున్న కట్టడాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వర్కాల గ్రామ సర్వే నెంబర్ 154లో ప్రభుత్వం పునరావాసం కింద భూసేకరణ చేపడుతుందన్నారు. ఇప్పటికే మూడుసార్లు నోటిఫికేషన్‌జారీ చేసి భూములు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. కొంతమందిభూ నిర్వాసితులు తమ భూముల్లో అక్రమ నిర్మాణాలను చేపట్టడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ అవసరాల నిమిత్తం ఇప్పటికే భూములను స్వీకరించినట్లు తెలిపారు. అక్రమ కట్టడాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో 154 సర్వే నెంబర్‌లో చేపట్టిన అక్రమ కట్టడాలను కూడా కూల్చివేస్తామని తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ సునీత, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.




## బొడ్రాయి పండుగకు వెళ్లి వస్తూ భార్య మృతి, భర్తకు గాయాలు

*చౌటుప్పల్, మే 26 ప్రభాతవార్త*

వలిగొండ మండలం సంగెం గ్రామంలో జరిగిన బొడ్రాయి పండుగకు వెళ్లి వస్తూ ఆదివారం రాత్రి చౌటుప్పల్ పట్టణంలోని తంగడపల్లి క్రాస్ రోడ్డు వద్ద హైద్రాబాద్- విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య మృతి చెందగా, భర్త తీవ్ర గాయాలకు గురైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. సంస్థాన్‌నారాయణపురం మండలం శేరిగూడెంకు చెందిన కడ్తాల సత్తయ్య(65), అతడి భార్య కడ్తాల పార్వతమ్మ(55)లు మోటార్ సైకిల్‌పై సంగెం గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పండుగకు వెళ్లి తిరిగి ఆదివారం రాత్రి తిరిగి శేరిగూడెంకు వెళ్తున్న సమయంలో జాతీయ రహదారిని దాటుతున్న క్రమంలో హైద్రాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న లారీ నెంబర్ ఎన్ఎల్02 ఎఎ 0364 డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా వచ్చి మోటార్ సైకిల్‌ను వెనుకనుంచి ఢీ కొట్టారు. ఈ ప్రమదంలో సత్తయ్య రెండు మోకాళ్ల వద్ద తీవ్ర రక్తస్రావం కాగా, పార్వతమ్మ కుడి కాలు తొడ భాగంలో విరిగి తీవ్ర రక్తస్రావం అయ్యింది. చికిత్స నిమిత్తం 108లో చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో పార్వతమ్మ మృతి చెందిందినట్లు తెలిపారు. మృతురాలి భర్త సత్తయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు సోమవారం కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## జిఎంపిఎస్ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

*చౌటుప్పల్, మే 26 ప్రభాతవార్త*

పెంపకం దారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం నిరంతరం పాటుపడుతుందని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహా, మండల కార్యదర్శి కొండె శ్రీశైలంలు అన్నారు. ఈ నెల 27న సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం చౌటుప్పల్‌లో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ ముఖ్య అతిథిగా హాజరౌతున్నారని, సంఘం జిల్లా, మండల కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామ సొసైటీల ప్రతినిధులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

## టిబి వ్యాధిపై అవగాహన కార్యక్రమం

*చింతపల్లి,26మే,ప్రభాతవార్త:*


టిబి ముక్త్ భారత్ అభియాన్ 100రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో టిబి వ్యాధిపై అవగాహన, స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉండటం, గళ్ల పడటంలాంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ఈ పరీక్షలన్ని ఉచితంగా చేస్తామన్నారు. ఛాతిలో నొప్పి, ఆకలి మందగించడం, జ్వరంలాంటి లక్షణాలు ఉంటే అశ్రద్ధ చేయకుండా టిబి పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే సంబందిత రోగులకు ఉచితంగా టిబి మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీసిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కు రైతులంతా హాజరు కావాలి

కామేపల్లి ఏవో బి.తారా దేవి కామేపల్లి, మే 26 ప్రభాతవార్త: కామేపల్లి రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫ రెన్స్ ను మంగళవారం ఉదయం 10 గం టల నుండి 11 గంటల వరకు నిర్వహిస్తు న్నట్లు మండల వ్యవసాయ అధికారి భూ క్యా తారా దేవి సోమవారం తెలిపారు. వానాకాలం సాగుకు సమాయత్తం అనే అంశం పై రైతులకు శాస్త్రవేత్తలు సలహా లు, సూచనలు అందజేస్తారని తెలిపారు. రైతులు ఈ సదవకాశమును సద్విని యోగం చేసుకోవాలని కోరారు. రైతులు త మ సందేహాలను కూడా నివృత్తి చేసుకోవ చ్చని తారా దేవి తెలిపారు.

## కవి సమ్మేళనంలో
## తుంగతుర్తి వాసుకి ద్వితీయ బహుమతి

*తుంగతుర్తి . మే 26.ప్రభాతవార్త,*




కవిరాజ్ స్మారక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్థాయి కవి సమ్మేళనంలో తుంగతుర్తి కి చెందిన జ్యోతిష పండితుడు డాక్టర్ ఎర్ర హరి కిషన్ ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. ఎర్ర హరికిషన్ కు "చిత్రం చెప్పిన పద్యం "అనే ఖండ కావ్యంలో సందేశాత్మక ,అభ్యుదయ ,అద్భుత ,శృంగార, వీర, కరుణ తదితర నవరసాలొలికించే పద్యాలను పొందుపరిచారు, ఈ సందర్భంగా ఆదివారం రాత్రి డాక్టర్ ఎర్ర హరికిషన్ నో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, సుధాకర్ గ్రూప్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మీలా సహదేవ్ ,మనం వికాస వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్ ,సాహితీవేత్తలు పోరెడ్డి రంగయ్య ,డాక్టర్ కృష్ణ కౌండిన్య ,వేముల వెంకటేశ్వర్లు ,సాగర్ల సత్తయ్య ,గోడి తల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం.

*.నూతనకల్..మే. 26 ప్రభాతవార్త.*



.పిల్లలందరూ బడిలో ఉన్నప్పుడే జ్ఞానవంతులుగా తీర్చిదిద్దబడి తమ హక్కులను పొందుతారని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు, ఎంవి ఫౌండేషన్ జాతీయ కోఆర్డినేటర్ ఆర్.వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఉమాదేవి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఎంవీ ఫౌండేషన్ సామాజిక కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.బాల కార్మిక నిర్మూలన కోసం ఈ ప్రాంతంలో అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించామని,పిల్లలు బడిలో ఉండాలనే రాజీలేని సిద్ధాంతంతో అలుపెరుగని పోరాటం చేశామని తెలిపారు.బాల్యవివాహాల నిర్మూలన కోసం కార్యకర్తలు ప్రతి గ్రామంలో కళాబృందంగా ఏర్పడి వీధి నాటకాలు ప్రదర్శించి ప్రజలలో చైతన్యం నింపి గ్రామస్తుల,అధికారుల సహకారంతో బాల్యవివాహాల నిలుపుదల చేశారని తెలిపారు. బాలల హక్కుల కోసం ఈ ప్రాంతంలో జరిగిన చైతన్య కార్యక్రమాలను వివిధ ప్రాంతాలలో అమలు చేశామని తెలిపారు.ఎంవీ ఫౌండేషన్ మాజీ జిల్లా కోఆర్డినేటర్ ఇ.వెంకటేష్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం యువత పాదయాత్రలు చేసి పిల్లలు ఉండాల్సిన సరైన చోటు పాఠశాలలే అని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో,బడిలో పిల్లలు ఉన్నప్పుడే పేదరికం పోతుంది అని నమ్మి ప్రజలను చైతన్యవంతం చేయడంలో కార్యకర్తలు చేసిన కృషి అమోఘమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ మాజీ మండల కోఆర్డినేటర్ పి.రామచంద్రయ్య,చిప్పలపెల్లి రవి,రాంపాక విజయ్ కుమార్, దండ సరేందర్ రెడ్డి,సురారపు వెంకన్న,రాజు,అంజయ్య, దామోదర్ నాయక్, చైతన్య,రుజీనా,భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు

*తుంగతుర్తి . మే 26.ప్రభాతవార్త,*



మండలం లోని గోరంట్ల గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రభాకర్ మధ్య నిషేధం కోసం ప్రచారం చేస్తున్నాడు. చుట్టూ ఉన్న గ్రామాలలో నిర్వహించి సంతలలో జాతరలో విచిత్ర వేషధారణ ధరించి మద్యం ,డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల పై ప్రచారం నిర్వహిస్తున్నాడు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే సౌనమ్మ జాతరలో ప్రచారంనిర్వహించారు. మద్యం, డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు అంటూ మైకు ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం ,డ్రగ్స్ తీసుకోవడం వల్ల తమ జీవితాలను నాశనం చేసుకోవడమేనని అన్నారు. మద్యం తీసుకోవడం వల్ల మన కుటుంబాలను నాశనం చేస్తుంది అని అన్నారు. మద్యం ,డ్రగ్స్ , మాదకద్రవ్యాల వైపు చూడకూడదని అన్నారు.

## అర్హులైన లబ్ధి దారులందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

*తుంగతుర్తి. మే 26. ప్రభాతవార్త,*



ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లో రాజకీయా లతో సంభంధం లేకుండా అర్హులైన అందరికి ఇండ్లు ఇవ్వాలనీ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన తెలియ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం లో సీబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా అందరికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతిరెడ్డి గోపాల్ రెడ్డి. మండల నాయకులు గుడిపాటి వీరయ్య. గునిగంటి యాదగిరి. బొంకూరి మల్లేష్. బొజ్జ సాయికిరణ్. కొండగడుపుల వెంకటేష్. కొల్లూరి మహేందర్. పులుసు ఉప్పలయ్య. అకారపు భాస్కర్..లాకావత్ దశరద. గోపగాని వెంకన్న. ప్రసాద్. కొండగడుపుల నాగయ్య. షేక్ జూనీ. సిమ్మాద్రి. బెడదరాములు. పూన్య నాయక్.. వీరన్న నాయక్. యాకో నాయక్. సోమేశ్.. తదితరులు పాల్గొన్నారు

# మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలి

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

### వామపక్ష, ప్రజాసంఘాల నాయకుల డిమాండ్

*ప్రభాతవార్త, నడిగూడెం, ( సూర్యాపేట)*



చత్తీస్ గడ్ ఎన్కౌంటర్ లో మృతిచెందిన27 మంది మావోయిస్టుల మృత దేహాలను కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు అప్పగించాలని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ చత్తీస్ఘడ్‌లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 27మందిని ఎన్‌కౌంటర్ చేయడాన్ని వామపక్ష, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. చర్చలకు తాము సిద్ధమేనని మావోయిస్టులు పదేపదే చేసిన విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం, చత్తీస్ఘడ్ రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిన పెట్టి అమానవీయంగా మావోయిస్టులను తుడిచిపెట్టే విధానాన్ని అనుసరిస్తున్నాయని విమర్శించారు. పైగా ప్రధాని, హోంమంత్రి ప్రకటనలు ఎన్‌కౌంటర్‌పై హర్షం వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అనేక రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు మావోయిస్టులతో చర్చలు జరిపే విషయాన్ని పరిశీలించాలని పలు విజ్ఞప్తులు చేశాయన్నారు. మావోయిస్టు రాజకీయలతో భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ వారితో వెంటనే చర్చలు జరపాలని, పారామిలటరీ దాడులను ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చత్తీస్ గడ్ లో జరిగిన ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని కోరారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూమిని అంబానీ, హదాని వంటి కార్పోరేట్ సంస్థల అధిపతులకు అప్పగించడం కోసమే ఆపరేషన్ చేపట్టిందని విమర్శించారు. శాంతి భద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తున్నారని అన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృత సమస్యగా పరిగణించి చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. శాంతి భద్రతల సమస్యగా చూడడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ప్రజలంతా ఉద్యమించాలని అన్నారు. మావోయిస్టులపై దాడుల పేరుతో ఆదివాసులను చంపుతున్నారని విమర్శించారు. డ్రోన్ కెమెరాలతో వెతికి మరి చంపడం సమంజసం కాదన్నారు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును కాల కాల రాయడంలోనే భాగంగా బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు చేపట్టాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్.భద్రయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు,సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కునుకుంట్ల సైదులు, సామాజిక అధ్యయన వేదిక కో కన్వీనర్ రేపాక లింగయ్య, బహుజన మహాసభ రాష్ట్ర కమిటీ సభ్యులు నారా బోయిన వెంకట్ యాదవ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, డిటిఎఫ్ జిల్లా నాయకులు యోగానంద చారి, నాయకులు మందడి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

*రామన్నపేట, మే26 ప్రభాతవార్త,*



పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండలంలోని పల్లివాడ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాచకొండ సుధారాణి స్పష్టం చేశారు. గ్రామంలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించిన అనంతరం గ్రామపంచాయతీ వద్ద పీ.టీ.ఎమ్ నిర్వహించి ఈ సందర్భంగా హెచ్ .ఎమ్ సుధారాణి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటుపుస్తకాలు యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. యోగా, కరాటే, ఆటపాటల ద్వారా పాఠ్యాంశాల బోధన జరుగుతుందని మానసికంగా, శారీరకంగా పిల్లలు అభివృద్ధి చెందాలంటే తమ పిల్లల మంచి భవిష్యత్తుకు గట్టి పునాది ఉండాలంటే పిల్లలను మన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, అంగన్ వాడీ టీచర్లు టి. సంధ్యారాణి, ఇ. ధనమ్మ, నర్సింహా, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే 143 కి పలువురు జర్నలిస్టులు రాజీనామా

*నిడమనూరు, ప్రభాతవార్త, మే 26:*

నిడమనూరు మండల కేంద్రానికి చెందిన పలువురు జర్నలిస్టులు టీయూడబ్ల్యూజే 143 జర్నలిస్టు సంఘానికి రాజీనామా చేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం నిడమనూరు మండల అధ్యక్షుడు కూన్ రెడ్డి బాలకోటిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వక్కంటి అరుణ్ కుమార్, కోశాధికారి ఉమ్మడి వెంకటరెడ్డి, త్రిపురారం మండలానికి చెందిన నాతి రమేష్, హాలియా మండలానికి చెందిన షేక్ కరీం, ఇట్టే కోటి, వనమాల కోటి, ఎం. రమణ నాయుడు, కే. రాంరెడ్డి లు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 27న ఉదయం 7గంటల నుండి 10గంటల వరకు 33/11 కెవి పట్టణ సబ్‌స్టేషన్‌నుండి అశోక్‌నగర్ ఫీడర్ (బస్టాండ్ ఎదురుగా) మరమ్మతుల పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లుమిర్యాలగూడ టూటౌన్ ఎఇ ఎన్.రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక అర్టీసి బస్టాండ్, కూరగాయల మార్కెట్, మున్సిపాలిటీ కాంప్లెక్స్, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం, మీసేవా, కళాభారతి,ఎన్ఎస్‌పి క్యాంపు పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అయా ప్రాంతాల వినియోగదారులు విద్యుత్‌అధికారులకు, సిబ్బందికి సహకరించి మెరుగైన నాణ్యమైన సేవలు పొందాలన్నారు.

# భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలి

## సేవా దృక్పథంతో విధులు నిర్వహించాలి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సేవా దృక్పథం తో లైసెన్స్ సర్వేయర్లు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లైసెన్స్ సర్వేయర్ శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న భూముల సర్వే నిజాం కాలం నాటిదని ఆ సర్వే సహాయంతో లైసెన్స్ సర్వేయర్లు అప్డేట్ చేసుకుంటూ కచ్చితమైన మ్యాప్ ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వం ఏంతో ప్రతిష్టత్మాకంగా భూ భారతి చట్టం రూపొందించటం జరిగిందని చట్టం అమలులో భాగంగా రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు భూముల మ్యాప్ పాస్ బుక్ లో ప్రింట్ ఇవ్వటానికి భూములను సర్వే చేయుటకు లైసెన్స్ సర్వేయర్ల నుండి దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా స్వీకరించటం జరిగిందని జిల్లాలో మొదటి విడత కింద 235 మంది అభ్యర్థులకి మే 26 నుండి జూలై 26 వరకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.అభ్యర్థులు అందరు యువత కాబట్టి చురుకుగా పనిచేస్తూ భూ సమస్యలని న్యాయబద్ధంగా పరిష్కరిస్తూ రైతులపట్ల మంచి ప్రవర్తనతో మెలగాలని కలెక్టర్ సూచించారు.నిత్య జీవితంలో ఎన్ని మార్పులు, సాంకేతిక మార్పులు, కంప్యూటర్స్, ఇతర సాఫ్ట్ వేర్ టెక్నాలజీలు రోజు రోజుకు కోత్తగా వస్తున్నాయని, టెక్నాలజీ పెరుగుతున్నదని, ఎన్ని మార్పులు జరిగినా కూడా ఈ భూముల



విషయంలో మాత్రం సహజంగానే అలాగే ఉన్నామని, రైతులు ఈ భూముల వ్యవసాయం చేస్తేనే మనమంతా సుఖసంతోషములతో బ్రతుకుచున్నామని, అందుకే ఈ భూములను ఎప్పటికప్పుడు పర్యవీక్షి స్తూ, ఎలాంటి గెట్టు తగాదాలు లేకుండా ఉడెందుకు గాను, హద్దులను కాపాడేందుకు గాను, సర్వేయర్ ల కొరత తీరెందుటకై రాష్ట్ర ప్రభుత్వము "భూ భారతి" స్కీం ప్రారంభించిందని తెలిపారు. ఈ స్కీం ద్వారా భూములు, లావాదేవిలు, జరిగినప్పుడు సర్వే చేసీ హద్దులను నక్షాల్లో పొందుపరిచిన తర్వాత రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, దీనివలన తగాదాలకు చోటు ఉండదని కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువకులు శ్రద్ధగా ఈ ట్రైనింగ్ పూర్తి చేసీ రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాకు 235 మందికి ట్రైనింగ్ ఇచ్చి, ఎగ్జామ్ పెట్టి పాస్ అయిన వారికి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. థియరి ప్లాట్టింగ్, నోట్ బుక్స్, కాల్యాకులేటర్, వృత్తలేఖిని, పెన్నులతో కూడిన కిట్టును కలెక్టర్ అభ్యర్థులకి పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో ఎడి ఎస్ ఎల్ ఆర్ శ్రీనివాసరెడ్డి,డి ప్యూటీ ఇన్స్ పెక్టర్ చంద్రశేఖర్, ప్రకాష్, సర్వేయర్లు శ్రీనివాస్, శ్యామ్, సమీర్, అలెన్ జోసెస్,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వేయర్లు శిక్షణ తరగతులను సద్వినియం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు

భువనగిరి, మే 26 ప్రభాతవార్త

:ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సర్వేయర్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం భువనగిరి పట్టణంలోని వెన్నెల కళాశాల లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొదటి రోజు శిక్షణ కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమానికి 198 మంది సర్వేయర్లు పాల్గొంటున్నారని , వీరిని మొత్తం 10బ్యాచ్ లుగా చేసి రెండు బ్యాచిలుగా థియరీ కి, 8 బ్యాచిలు క్షేత్ర స్థాయి గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిక్షణా కార్యక్రమం 50 రోజుల పని దినాలు జరుగుతాయన్నారు. శిక్షణలో భాగంగా సర్వేలో 35 సెక్షన్లు ఉంటాయని వాటికి సంబంధించినవి అన్ని చదివి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అట్టి వాటికి సంబంధించిన వాల్యూం లను జాగ్రత్తగా చదవాలన్నారు. ముఖ్యంగా సర్వేలు ఫీల్డ్ ట్రాకింగ్ చాలా కీలక మైనదని , ఫీల్డ్ లో భాగంగా రకరకాల భూములను సర్వే చేయాల్సి ఉంటుందన్నారు.





సర్వే అనేది జీవితంలో ఒక స్కిన్ లాంటిదని, భూమి సర్వే చేసేటప్పుడు రక రకాలుగా(వంకర టింకరగా) భూమి కొలత ఉంటుందని దానికి అనుగుణంగా రెక్టాంగిల్ , స్క్వేర్ లేదా ట్రయాంగిల్ ఆకారాలను ఉపయోగిస్తూ భూమి సర్వేను సులభంగా చేయవచ్చన్నారు.అనంతరం సర్వేకు సంబంధించిన మెటీరియల్ ను శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు అందజేశారు.శిక్షణ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి వేణుగోపాల్ రెడ్డి, సర్వేయర్లు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం

## ఘనంగా తిరువీధి ఉత్సవ సేవ

భువనగిరి రూరల్ మే26 ప్రభాతవార్త

:శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వైశాఖం కృష్ణ పక్షం వసంత ఋతువు చతుర్దశి సోమవారం కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సుప్రభాతసేవతో ప్రారంభించి శ్రీ మహాలక్ష్మి మ్మ అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనం, స్వామివారికి వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చి, అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. అనంతరం జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి





సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవలో స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.

## లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

భువనగిరి ,మే 26 ప్రభాతవార్త:



ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం క్రింద యూనిట్ల కేటాయింపు, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ హన్మంతరావు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సంబంధిత అధికారులతో నిర్వహించారు.రాజీవ్ యువ వికాసం పథకంలో ఆన్లైన్లో నమోదు చేసుకున్న అభ్యర్థుల వివరాలు, మండలాల వారీగా లబ్దిదారుల ఎంపిక, బ్యాంకుల వారీగా లబ్దిదారుల పంపిణీ, టార్గెట్ల వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షి ంచారు. లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, గడువులోగా చర్యలు పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం క్రింద ఇప్పటికే మంజూరు చేసిన లబ్దిదారులు తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించి వేగంగా పూర్తిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు జిల్లా కలెక్టర్ జి. వీరారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, ఎల్.డి.యమ్ శివరామకృష్ణ , హౌసింగ్ పిడి విజయ్ కుమార్ సింగ్, మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

మేళ్లచెరువు మే 26 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం మాస శివరా త్రి సందర్భంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్స వకార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతి అర్చనలు, పుణ్యాహవచనం, కంకణధారణ, కలశస్థాపన, పటు ్టవస్త్రాల సమర్ఫణ, వివిధ రకాల పుష్పమాల లతో అలంకరణ, జీలకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, మంగళ హారతులు, అభిషేకములు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్న ప్రసాద వితరణ,గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార ్యక్రమాలలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సి ంహారెడ్డి,ధర్మకర్తలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల జాతరకు భారీగా తరలి రావాలి

### జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్

మిర్యాలగూడ. మే 26 ప్రభాతవార్త:

హైదరాబాద్ జలవిహార్ లో ఈనెల 31న నిర్వహించనున్న టీజేఎఫ్ రజితోత్స వ సభలను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన టి యు డబ్ల్యూ జె ( హెచ్ 143 )యూనియన్ సర్వసభ్య సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శేషరాజుపల్లి వీరస్వామి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అన్నెబోయిన మట్టయ్యతో కలిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రె స్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ సారధ్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ జర్నలిస్టుల పోరం స్వరాష్ట్ర తెలంగాణ సాధన కొరకు అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి గల్లీ నుంచి ఢిల్లీ దాకా బలమైన పోరాటాలు చేసిందన్నారు. నాటి పోరాట ఘట్టాలు నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి దండా భాస్కర్, జిల్లా కార్యనిర్వాహా క కార్యదర్శి మల్లే నాగిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వి రగని లక్ష్మీ నారాయణ, బొంగరాల మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.